జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ॥ సంపుటి:1 ॥ సంచిక: 118 ॥ బుధవారం ॥ 23-9-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-

23 సెప్టెంబర్ 2026 - బుధవారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు భాద్రపద మాసం - శుక్లపక్షం సూర్యోదయం - ఉ. 6:08 సూర్యాస్తమయం - సా. 6:08 తిథి ద్వాదశి రా. 10:46 వరకు తరువాత త్రయోదశి సంస్కృత వారం సౌమ్య వాసరః నక్షత్రం శ్రవణ ఉ. 8:58 వరకు తరువాత ధనిష్ఠ యోగం సుకర్మ సా. 4:20 వరకు కరణం బవ ఉ. 10:19 వరకు భాలవ రా. 10:46 వరకు వర్జ్యం మ. 1:23 నుండి మ. 3:05 వరకు దుర్ముహూర్తం ఉ. 11:44 నుండి మ. 12:32 వరకు రాహుకాలం మ. 12:08 నుండి మ. 1:38 వరకు యమగండం ఉ. 7:38 నుండి ఉ. 9:08 వరకు గుళికాకాలం ఉ. 10:38 నుండి మ. 12:08 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:32 నుండి తె. 5:20 వరకు అమృత ఘడియలు రా. 11:34 నుండి రా. 1:15 వరకు అభిజిత్ ముహూర్తం లేదు గమనిక: "ం" అనగా మరుసటి రోజున

సోషల్ మీడియాకు స్వస్తి

జూరాల నీటిపై రేవంత్ చొరవ

కర్ణాటక ముఖ్యమంత్రి డీకే తో రేవంత్ చర్చలు

ఐదు టీఎంసీల నీటి విడుదలకు విజ్ఞప్తి

రైతుల సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు





ఉమ్మడి పాలమూరు జిల్లాలో నెలకొన్న సాగునీటి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. జూరాల ప్రాజెక్టుకు ఐదు టీఎంసీల నీటిని విడుదల చేయాలని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌ను కోరారు. మంగళవారం జరిగిన ఫోన్ సంభాషణలో జిల్లాలోని వర్షా భావ పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించినట్లు సమాచారం.

హైదరాబాద్, సెప్టెంబర్ 22: జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీరు అందక ఇప్పటికే సాగు చేసిన పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే నీటి విడుదలకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కర్ణాటక ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రులు జూపల్లి కృష్ణారావు, శ్రీహరి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తరువాయి 2 వ పేజీలో...

తెలంగాణకు భారీ వర్షాలు

వాయుగుండంతో 2 రోజులు వర్షాలు

ఎనిమిది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

అప్రమత్తంగా ఉండాలని సూచన

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో తెలంగాణ రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. మంగళవారం, బుధవారం రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 22: జిల్లా యంత్రాంగాలు అప్రమత్తంగా ఉండాలని సూచనలు జారీ చేశారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాష్ట్రంలోని ఎనిమిది జిల్లాల్లో అతి భారీ వర్షాలు, మరో 20 జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. పెద్దపల్లి, -2 వ పేజీలో..

ఎంఎల్టీ విద్యార్థులకు క్రీడా బహుమతులు

హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్.. విజేతలకు ప్రశంసలు, అభినందనలు

నారాయణగూడలోని ఐపిఎం కాలేజ్ ఆఫ్ ఎంఎల్టీలో నిర్వహించిన క్రీడా బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బీఎస్సీ ఎంఎల్టీ, డీఎంఎల్టీ విద్యార్థుల కోసం నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 22: విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు విద్యా సంస్థల్లో సానుకూల వాతావరణాన్ని పెంపొందిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతో అవసరమని తరువాయి 2 వ పేజీలో...

నీటి కొరతతో విభేదాలు

డెస్క్, సెప్టెంబర్ 22: దేశంలో నీటి వనరులపై ఒత్తిడి రోజు రోజుకు పెరుగుతోంది. జనాభా విస్తరణ, వ్యవసాయ అవసరాలు, పారి శ్రామిక వినియోగం, పట్టణీకరణ వంటి కారణాలతో నీటి డిమాండ్ గణనీ యంగా పెరుగుతుండగా అందుబా టులో ఉన్న జల వనరులు మాత్రం పరిమితంగానే ఉన్నాయి. ఈ పరిస్థి తుల్లో నదీజలాల పంపిణీ, జలాశయాల -2 వ పేజీలో...

జల నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ఢిల్లీలో జల వారోత్సవానికి శ్రీకారం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22: దేశంలో జల వనరుల సంరక్షణ, నిర్వహణపై చర్చలకు వేదికగా నిలిచే తొమ్మిదవ భారత అంతర్జాతీయ జల వారోత్సవం 2026ను ఉప రాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ మంగళవారం ప్రారంభించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ, విదేశాల నుంచి వచ్చిన నిపుణులు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. "వాతావరణ మార్పులను తట్టుకునే జల నిర్వహణ" అనే ప్రధాన అంశంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. జల వనరుల సమర్థ వినియోగం, నీటి భద్రత, తరువాయి 2 వ పేజీలో...

భారీ వర్షాలపై సీఎం అప్రమత్తత

అధికార యంత్రాంగానికి కీలక ఆదేశాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 22: హైదరాబాద్ నగరంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. నగర పరిధిలోని మూడు మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు, హైడ్రా అధికారులు, పోలీసు కమిషనర్లు పరస్పర సమన్వయంతో -2 వ పేజీలో...

రామమందిర విరాళాల వ్యవహారంపై దర్యాప్తు

నగదు లెక్కింపులో 105 అనుమానాస్పద ఘటనలు

ఎనిమిది మంది పాత్రపై సిట్ విచారణ

వెండి, విలువైన వస్తువుల్లో తేడాలు లేవని నివేదిక

అయోధ్య, సెప్టెంబర్ 22 : అయోధ్య రామమందిరానికి వచ్చిన విరాళాల నిర్వహణలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు చేస్తున్న ప్రత్యేక దర్యాప్తు బృందం కీలక విషయాలను గుర్తించింది. ఆలయంలోని నగదు లెక్కింపు గది నుంచి డబ్బును అనధికారికంగా తరలించడం లేదా దాచిపెట్టినట్లు భావిస్తున్న 105 ఘటనలను గుర్తించినట్లు సిట్ తన నివేదికలో పేర్కొంది. ఈ నివేదికను సుప్రీంకోర్టు ధర్మాసనం పరిశీలించింది. నగదు వ్యవహారంపై దర్యాప్తు కొనసాగుతుండగా, విలువైన వెండి వస్తువులు, ఇతర విరాళాల విషయంలో మాత్రం ఎలాంటి వ్యత్యాసాలు గుర్తించలేదని నివేదిక వెల్లడించింది. యాత్రికుల సౌకర్య కేంద్రంలోని తరువాయి 2 వ పేజీలో...

డీఎస్సీ రగడ

ఏపీలో వేడెక్కిన రాజకీయం

డీఎస్సీ నియామకాలపై రాజకీయ రచ్చ

గవర్నర్‌ను కలవనున్న జగన్

ఈ వివాదంపై గవర్నర్‌కు జగన్ ఫిర్యాదు

డీఎస్సీ, కార్యకర్తలపై దాడులే ప్రధాన అంశాలు

ఆంధ్రప్రదేశ్‌లో మెగా డీఎస్సీ నియామకాల వ్యవహారం రోజురోజుకూ రాజకీయంగా వేడెక్కుతోంది. ఉపాధ్యాయ నియామకాల్లో అవకతవకలు జరిగాయంటూ వైఎస్సార్‌సీపీ ఆరోపణలు చేస్తుండగా.. నియామక ప్రక్రియ నిబంధనల ప్రకారమే జరిగిందని కూటమి ప్రభుత్వం చెబుతోంది. ఈ వివాదం ఇప్పుడు విజయవాడ కేంద్రంగా మరోసారి చర్చనీయాంశమైంది. సెప్టెంబర్ 21న విజయవాడలోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నిరసనకు దిగడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు నిరసనను అడ్డుకోవడంతో పలువురు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు.

ప్రధానంగా మెగా డీఎస్సీ-2025లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా నియామకాలపై ప్రశ్నలు తలెత్తాయి. వైఎస్సార్‌సీపీ నేతలు కొందరు అభ్యర్థుల అర్హతలు, సర్టిఫికెట్ల పరిశీలన, వెరిఫికేషన్ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక అభ్యర్థికి టెట్‌లో వచ్చిన మార్కులు, ఆ తర్వాత జరిగిన అర్హత పరిశీలనపై అధికారులు ఇచ్చిన వివరణల్లో పరస్పర విరుద్ధతలు ఉన్నాయని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. ఒక అభ్యర్థి ఏడు దశల పరిశీలనను ఎలా దాటారని ఆయన ప్రశ్నించారు. అయితే ఇవి వైఎస్సార్‌సీపీ చేసిన ఆరోపణలేనని, వాటిపై విచారణ జరుపుతున్నామని అధికారులు చెబుతున్నారు.

వివాదంలో మరో కీలక అంశం స్పోర్ట్స్ కోటా

2025 మెగా డీఎస్సీలో స్పోర్ట్స్ కోటా కింద 372 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసినట్లు ప్రభుత్వం చెబుతుంది. ఈ పోస్టులకు రాత పరీక్ష లేకుండా ఎంపికలు జరిగాయని, సర్టిఫికెట్ల ఆధారంగా నియామకాలు చేపట్టారని సమాచారం. ఎంపికైన ఉపాధ్యాయులు మాత్రం తమ నియామకాలు నిబంధనల ప్రకారమే జరిగాయని, తమ క్రీడా ప్రతిభకు సంబంధించిన తరువాయి 2 వ పేజీలో..

నేటి రాశి ఫలాలు

మేషం: ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. చేపట్టిన పనులు వాయిదా పడతాయి. బంధువర్గంతో స్వల్ప వివాదాలు ఉంటాయి. వృత్తి, వ్యాపారాలు మందకొడిగా సాగుతాయి. ఆరోగ్య సమస్యలు భాదిస్తాయి. ఇంటాబయట ఊహించని సమస్యలు కలుగుతాయి.

వృషభం: నిరుద్యోగుల యత్నాలు సఫలమౌతాయి. మిత్రులతో విందువినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ సభ్యుల నుండి శుభవార్తలు అందుతాయి. వృత్తి, వ్యాపారాలు మరింత అనుకూలంగా సాగుతాయి. నూతన వాహనం కొనుగోలు చేస్తారు. ఆకస్మిక ధన వస్తు లాభాలు పొందుతారు.

మిధునం: చేపట్టిన పనులు నత్తనడకన సాగుతాయి. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో ఒక వ్యవహారంలో మాటపట్టింపులు తప్పవు. నిరుద్యోగులకు శ్రమ తప్ప ఫలితం కనిపించదు. వృత్తి ఉద్యోగాలు నిరుత్సాహపరుస్తాయి. ఆదాయానికి మించి ఖర్చులు పెరుగుతాయి.

కర్కాటకం: వృత్తి, వ్యాపారాలు సంతృప్తికరంగా సాగుతాయి. కుటుంబంలో శుభకార్యాలు నిర్వహిస్తారు. స్థిరాస్తి వివాదాలు పరిష్కార దిశగా సాగుతాయి. సమాజంలో ప్రముఖులతో పరిచయాలు విస్తృతమవుతాయి. నూతన వాహన యోగం ఉన్నది. ఉద్యోగమున అధికారులతో చర్చలు ఫలిస్తాయి.

సింహం: వ్యాపార, ఉద్యోగాలలో కొంత గందరగోళ పరిస్థితులు ఉంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన వ్యవహారాలలో కొద్దిపాటి ఆటంకాలు తప్పవు. ఆర్థిక ఇబ్బందులు కొంత చికాకు పరుస్తాయి. కుటుంబ సభ్యులతో ఊహించని వివాదాలు కలుగుతాయి. చిన్నపాటి ఆరోగ్య సమస్యలు బాధిస్తాయి.

కన్య: కుటుంబ సభ్యులతో దైవదర్శనాలు చేసుకుంటారు. నూతనోత్సాహంతో కొన్ని పనులు పూర్తిచేస్తారు. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. నూతన గృహ వాహన యోగం ఉన్నది. సమాజంలో విశేషమైన ఆదరణ పెరుగుతుంది. ప్రముఖులతో పరిచయాలు ఉత్సాహాన్నిస్తాయి.

తుల: వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం ఉంటుంది. దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు కలుగుతాయి. స్థిరాస్తి క్రయవిక్రయాలలో నూతన లాభాలు అందుకుంటారు. రాజకీయ ప్రముఖుల నుండి సమావేశాలలో ఆహ్వానాలు అందుతాయి. చిన్ననాటి మిత్రులతో సఖ్యతగా వ్యవహరిస్తారు.

వృశ్చికం: ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఉద్యోగాలలో అధికారుల నుండి ఊహించని ఇబ్బందులు ఎదురవుతాయి. చేపట్టిన పనులు మందగిస్తాయి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది. ఉద్యోగయత్నాలు నత్తనడకన సాగుతాయి. వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

ధనస్సు: వృత్తి, వ్యాపారాలలో స్థానచలన సూచనలు ఉన్నవి. చేపట్టిన పనులలో శ్రమకు తగిన ఫలితం కనిపించదు. స్వల్ప అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. నిరుద్యోగ ప్రయత్నాలు కలసిరావు. సోదరులతో ఆస్తి విషయంలో స్వల్ప వివాదాలు ఉంటాయి. ఆలయ సందర్శనం చేసుకుంటారు.

మకరం: వ్యాపారాలలో విస్తరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. సంఘంలో పేరు కలిగిన వ్యక్తులతో పరిచయాలు పెరుగుతాయి. ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. విద్యార్థుల కష్టం ఫలిస్తుంది. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు అనుకూలిస్తాయి. చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు.

కుంభం: వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు తొలగుతాయి. చాలాకాలంగా పూర్తికాని పనులు పూర్తి చేస్తారు. చిన్ననాటి మిత్రులతో విందువినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. దూరపు బంధువుల నుండి విలువైన సమాచారం సేకరిస్తారు. సంతాన విద్య ఉద్యోగ విషయంలో శుభవార్తలు అందుతాయి.

మీనం: పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. ముఖ్యమైన పనులు మందకొడిగా సాగుతాయి. ఉద్యోగాలలో సహోద్యోగులతో మాటపట్టింపులు ఉంటాయి. అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. వృధా ఖర్చుల విషయంలో పునరాలోచన చేయడం మంచిది. వృత్తి వ్యాపారాల్లో శ్రమ తప్ప ఫలితం కనిపించదు.

ఎంఎల్టీ విద్యార్థులకు క్రీడా బహుమతులు

తరువాయి 2 వ పేజీలో...

అన్నారు. క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని, జట్టు స్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ వంటి విలువలను పెంపొందిస్తాయని వివరించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మంత్రి అభినందించారు. గెలుపు, ఓటమిని సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని క్రీడలు నేర్పుతాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను వెలికితీసి ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు. విద్యా సంస్థలు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు కూడా విద్యార్థులను అభినందించారు. వైద్య, సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవడంతో పాటు సామాజిక బాధ్యతలను కూడా గుర్తుంచుకోవాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్ పురోగతికి అవసరమైన మార్గదర్శకత్వం అందించేందుకు విద్యాసంస్థలు కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో క్రీడా

పోటీల విజేతలకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కళాశాల యాజమాన్యం విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించే కార్యక్రమాలను తరచూ నిర్వహిస్తామని తెలిపింది. విద్యార్థులు కూడా ఈ కార్యక్రమం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, టీఎన్జీవో అధ్యక్షుడు మారం జగదీశ్వర్, జనరల్ సెక్రటరీ ముజీబ్, అసోసియేట్ ప్రెసిడెంట్ సత్యనారాయణ గౌడ్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్ విజయాలకు శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమం ముగిసింది.

జల నిర్వహణపై అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నీటి నిర్వహణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించనున్నారు. వాతావరణ మార్పుల ప్రభావంతో ప్రపంచ వ్యాప్తంగా నీటి వనరులపై పెరుగుతున్న ఒత్తిడి నేపథ్యంలో స్థిరమైన పరిష్కారాలను అన్వేషించడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశంగా నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సి. ఆర్. పాటిల్ పాల్గొన్నారు. నీటి వనరుల పరిరక్షణ, వర్షపు నీటి సంరక్షణ, నదుల పునరుజ్జీవనం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో నీటి వినియోగ సామర్థ్యాన్ని పెంపొందించేందుకు దేశం చేపడుతున్న చర్యలను ఆయన వివరించారు. భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించేందుకు సమిష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. ఈ సదస్సులో కేంద్ర సహాయ మంత్రులు వి. సోమన్న, రాజ్ భూషణ్ చౌదరి కూడా పాల్గొన్నారు. వివిధ దేశాల ప్రతినిధులు, జల వనరుల నిపుణులు, పరిశోధకులు, విధాన రూపకర్తలు నీటి నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు, అవకాశాలపై తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నీటి వినియోగాన్ని మరింత సమర్థవంతంగా మార్చే అంశాలపై చర్చలు జరగనున్నాయి. జల వనరుల నిర్వహణలో అంతర్జాతీయ సహకారం, శాస్త్రీయ పరిశోధనల ప్రాధాన్యం, వాతావరణ మార్పుల ప్రభావాన్ని తగ్గించే వ్యూహాలు ఈ సమావేశంలో ప్రధానంగా చర్చకు రానున్న అంశాలుగా అధికారులు తెలిపారు. వివిధ దేశాల అనుభవాలను పరస్పరం పంచుకోవడం ద్వారా మెరుగైన విధానాలను రూపొందించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. భారత అంతర్జాతీయ జల వారోత్సవం జల వనరుల రంగంలో పనిచేస్తున్న నిపుణులకు, విధాన నిర్ణేతలకు, పరిశోధకులకు ఒక ముఖ్య వేదికగా నిలుస్తోంది. నీటి సంరక్షణ, నిర్వహణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా కొత్త వ్యూహాల రూపకల్పనలో ఈ సదస్సు కీలక పాత్ర పోషించనుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలో జల భద్రత సాధనకు ఇటువంటి చర్చలు దోహదపడతాయని తెలిపారు.

తెలంగాణకు భారీ వర్షాలు

మొదటి పేజీ తరువాయి

జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్‌తో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆయా ప్రాంతాల్లో ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు.

ప్రస్తుతం బంగాళాఖాతంలో కొనసాగుతున్న వాయుగుండం రానున్న 12 గంటల్లో మరింత బలపడి తీవ్ర వాయుగుండంగా మారే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. దీని ప్రభావంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే పరిస్థితులు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. బుధవారం, గురువారం రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వాగులు, వంకలు, చెరువుల సమీపంలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో స్థానిక అధికారుల సూచనలు పాటించాలని కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగాలు ముందస్తు చర్యలు చేపడుతున్నాయి. విపత్తు నిర్వహణ బృందాలు, రెవెన్యూ, పోలీసు, మున్సిపల్ శాఖలను అప్రమత్తం చేశారు. అవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యలకు సన్నద్ధంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వర్షాల

కారణంగా రవాణా, విద్యుత్ సరఫరా, వ్యవసాయ కార్యకలాపాలపై ప్రభావం పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రజలు వాతావరణ శాఖ హెచ్చరికలను గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి ప్రవాహాలు అధికంగా ఉన్న ప్రాంతాల్లోకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

జూరాల నీటిపై రేవంత్ చొరవ

మొదటి పేజీ తరువాయి

మేగా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డి హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిశారు. కర్ణాటక ప్రభుత్వంతో చర్చించాల్సిన అంశాలపై ఈ సమావేశంలో సవివరంగా చర్చించారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేల బృందం బెంగళూరుకు బయలుదేరింది. కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో భేటీ అయి జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల అంశంపై చర్చించనున్నారు. నీటి విడుదలకు సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడంతో పాటు ఐదు టీఎంసీల నీటిని విడతల వారీగా విడుదల చేసే అవకాశాలపై చర్చించనున్నట్లు తెలిసింది.

జూరాల ప్రాజెక్టుకు నీటి విడుదల కోసం రైతులు గత కొంతకాలంగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. సాగునీటి కొరత కారణంగా పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల డిమాండ్లకు వివిధ రాజకీయ పార్టీలు కూడా మద్దతు ప్రకటించడంతో ఈ అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. జూరాల నీటి వ్యవహారం ప్రస్తుతం రాజకీయ, వ్యవసాయ రంగాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చురుకుగా చర్యలు చేపడుతుండగా, కర్ణాటక ప్రభుత్వంతో జరుగుతున్న చర్చల ఫలితంపై పాలమూరు ప్రాంత రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు. నీటి విడుదలపై తుది నిర్ణయం వెలువడితే సాగునీటి సమస్యకు కొంత మేర ఉపశమనం లభించే అవకాశం ఉంది.

భారీ వర్షాలపై సీఎం అప్రమత్తత

పనిచేస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ప్రధాన రహదారులు, కీలక జంక్షన్లు, కాలనీల్లో వర్షపు నీరు నిలిచిపోకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నీరు నిలిచిన ప్రాంతా ల్లో వెంటనే సిబ్బంది, యంత్రాలను మోహరించి పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకురావాలని సూచించారు. వర్షపు నీటి పారుదల వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

విరాళాల వ్యవహారంపై దర్యాప్తు

తరువాయి 2 వ పేజీలో...

నగదు లెక్కింపు గది, సీసీటీవీ దృశ్యాలు, డిజిటల్ ఆధారాలను సిట్ సమగ్రంగా పరిశీలించింది. ఈ పరిశీలనలో నగదు లెక్కింపు ప్రక్రియ సమయంలోనే అనధికారికంగా డబ్బు తరలింపు లేదా దాచివేత జరిగినట్లు అనుమానిస్తున్న 105 సందర్భాలు బయటపడ్డాయి. ఈ ఘటనల్లో నగదు లెక్కింపులో పాల్గొన్న కొందరు వ్యక్తుల సహకారం కూడా ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు సూచిస్తున్నాయని సిట్ తెలిపింది. ఈ కేసులో ఇప్పటివరకు ఎనిమిది మంది నిందితులను గుర్తించినట్లు దర్యాప్తు బృందం వెల్లడించింది. వారి బ్యాంకు ఖాతాల్లో జరిగిన లావాదేవీలు, వివరణ లేని నగదు జమలు, అనుమానాస్పద పెట్టుబడులు, స్థిరాస్తులు, చరాస్తుల వివరాలను అధికారులు సేకరించారు. ప్రతి నిందితుడి పాత్రను విడివిడిగా విశ్లేషిస్తూ, ఎంత మొత్తం దుర్వినియోగానికి గురై ఉండొచ్చన్న అంశాన్ని కూడా నివేదికలో పొందుపరిచినట్లు వెల్లడైంది. అక్రమంగా మళ్లించినట్లు అనుమానిస్తున్న నగదు ఎక్కడికి వెళ్లిందనే దానిపై కూడా సిట్ దృష్టి సారించింది. సంబంధిత వ్యక్తులను గుర్తించడం, వారిని విచారించడం, ఆర్థిక ఆధారాలను సేకరించడం వంటి చర్యలు కొనసాగుతున్నాయి. బ్యాంకు రికార్డులు, విరాళాల లెక్కలు, ఎలక్ట్రానిక్ డేటా, ఇతర ఆర్థిక పత్రాలను పరస్పరం సరిపోల్చి పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు 173 మంది సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసినట్లు సిట్ తెలిపింది. దర్యాప్తులో భాగంగా రామమందిర ట్రస్ట్ వద్ద ఉన్న విలువైన వస్తువులను కూడా అధికారులు తనిఖీ చేశారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లాకర్‌లో భద్రపరిచిన 803 విలువైన వస్తువులను భౌతికంగా పరిశీలించగా, వాటికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉన్నట్లు గుర్తించారు.

నీటి కొరతతో విభేదాలు

మొదటి పేజీ తరువాయి

వినియోగం, నీటి కేటాయింపుల అంశాలపై ప్రాంతాల మధ్య విభేదాలు ముదురుతున్నాయి. నీటి కొరత తీవ్రత పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య మరింత సంక్లిష్టంగా మారుతోంది. వర్షపాతం అసమానంగా కురవడం, వరుసగా ఏర్పడుతున్న వాతావరణ మార్పులు, భూగర్భ జలాల అధిక వినియోగం వంటి కారణాలు జల లభ్యతపై ప్రభావం చూపుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో తాగునీరు, సాగునీటి అవసరాలు తీర్చడమే సవాలుగా మారుతోంది. ఫలితంగా అందుబాటులో ఉన్న నీటి వాటాపై భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. జల వనరుల నిర్వహణలో సమన్వయం లోపించడం కూడా వివాదాలకు కారణమవుతోంది. వ్యవసాయ రంగం దేశంలో అత్యధిక నీటిని వినియోగించే రంగంగా ఉంది. పంటల సాగు విస్తరణతో పాటు నీటి అవసరాలు పెరుగుతున్నాయి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో జనాభా పెరుగుదలతో తాగునీటి డిమాండ్ కూడా అధికమవుతోంది. పరిశ్రమల అవసరాలు కూడా జల వనరులపై అదనపు భారం మోపుతున్నాయి.

ఢీఎస్సీ రగడ

మొదటి పేజీ తరువాయి

చెల్లుబాటు అయ్యే ధ్రువపత్రాల ఆధారంగానే ఉద్యోగాలు పొందామని చెబుతున్నారు. దీంతో ఒకవైపు ఆరోపణలు, మరోవైపు ఎంపికైన అభ్యర్థుల వివరణల మధ్య అసలు నిజానిజాలు తేల్చాలన్న డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలోనే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్‌ను కలవాలనుకో వడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించు కుంది. డీఎస్సీ నియామకాలపై స్వతంత్ర దర్యాప్తు జరపాలని, వివాదాస్పద అంశాలపై పూర్తి స్థాయి విచారణ అవసరమని వైఎస్సార్‌సీపీ ఇప్పటికే డిమాండ్ చేస్తోంది. జగన్ గతంలోనే ఈ వ్యవహారంపై సీబీఐ దర్యాప్తు కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఇప్పుడు గవర్నర్‌ను కలిసి డీఎస్సీ నియామకాలపై తమ అభ్యంతరాలు, అభ్యర్థుల ఫిర్యాదులు, విజయవాడలో చోటుచేసుకున్న పరిణామాలను వివరించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. విజయవాడలో జరిగిన తాజా పరిణామాలు ఈ వివాదాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాయి. శాప్ కార్యాలయం వద్ద వైఎస్సార్‌సీపీ నిరసనకు పోలీసులు అనుమతి ఇవ్వకపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. అనంత రం పోలీసులు లాఠీచార్జ్ చేసి ఆందోళనకారు లను చెదరగొట్టారని సమాచారం. అదే సమ యంలో డీఎస్సీ స్పోర్ట్స్ కోటా ద్వారా ఎంపికైన ఉపాధ్యాయులు కూడా అక్కడికి చేరుకుని తమ పై వస్తున్న ఆరోపణలను ఖండించారు. ఇరు వర్గాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి కేసులు కూడా నమోదై నట్లు తాజా సమాచారం.

సంపాదకీయం

బుధవారం 23-9-2026

మూడు పార్టీలకు అసలు పరీక్ష...
2028 ఎన్నికలు

అధికారం ఎవరి సొత్తూ కాదు. ఓటరు ఎవరికీ శాశ్వతంగా పట్టం కట్టడు. తెలంగాణ రాజకీయ చరిత్ర ఈ విషయాన్ని పలుమార్లు చాటింది. 2028 అసెంబ్లీ ఎన్నికలు సమీపించే నాటికి కాంగ్రెస్, బీఆర్ఎస్ బిజెపి పార్టీలకు అసలు పరీక్ష కానుంది. 2023 ఎన్నికల తీర్పు దీనికి అద్దం పడుతోంది. కాంగ్రెస్ 39.69 శాతం, బి.ఆర్.ఎస్ 37.62 శాతం, బిజెపి 14 శాతం ఓట్లు సాధించాయి. కాంగ్రెస్, బి.ఆర్.ఎస్ మధ్య ఓట్ల తేడా కేవలం 2.07 శాతం పాయింట్లు మాత్రమే. అయినా సీట్లలో కాంగ్రెస్ 64, బిఆర్ఎస్ 39, బిజెపి 8 స్థానాలు దక్కించుకున్నాయి. ఓట్లలో స్వల్ప మార్పు కూడా సీట్లలో భారీ రాజకీయ ప్రభావాన్ని చూపగలదన్నది ఈ ఫలితం చెప్పిన పాఠం.

2023లో మార్పు కోరుకున్న ఓటరు కాంగ్రెస్‌కు అధికారం అప్పగించాడు. ఇప్పుడు అదే ఓటరు కాంగ్రెస్ పాలనను కొలవనున్నాడు. ఆరు గ్యారెంటీల అమలు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళా పథకాలు, ఉచిత విద్యుత్, ఇళ్ల నిర్మాణం, యువతకు ఉద్యోగాలు, ఇవన్నీ ప్రకటనలతో కాదు, ప్రజల అనుభవాలతోనే లెక్కకట్టబడతాయి. పాలనలో పారదర్శకత, భూ వ్యవహారాలు, బదిలీలు, కాంట్రాక్టులు, అవినీతి ఆరోపణలపై ప్రభుత్వం అనుసరించే వైఖరి కూడా కీలకం. 2028లో కాంగ్రెస్‌కు లిమేం ఏం చేశాం ?లి అన్నదే ప్రధానం.

37.62 శాతం ఓటు బి.ఆర్.ఎస్ కు ఉన్న బలమైన రాజకీయ పునాదిని సూచిస్తోంది. అయితే ఓటమి తర్వాత కేడర్‌ను పునరుద్ధరించడం, నాయకత్వాన్ని సమన్వయం చేయడం, యువతలో కొత్త నమ్మకం కల్పించడం ఆ పార్టీ ముందున్న సవాళ్లు. గత పదేళ్ల పాలనను గుర్తు చేయడం మాత్రమే సరిపోదు. తిరిగి అధికారంలోకి వస్తే ఏం చేస్తామన్నదే ప్రజలకు చెప్పాలి. రైతులకు కొత్త విధానం, యువతకు ఉపాధి, నైపుణ్యాలు, పట్టణ తెలంగాణకు అభివృద్ధి నమూనా, ఇవన్నింటిపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ అవసరం.

2023లో 14 శాతం ఓట్లతో 8 స్థానాలు గెలుచుకున్న బిజెపి రాష్ట్ర రాజకీయాల్లో తన స్థానం పెంచుకుంది. ఇప్పుడు ఆ ఓటు శాతాన్ని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడమే సవాలు. జాతీయ నాయకత్వ ప్రభావంతో పాటు తెలంగాణ సమస్యలపై నిరంతర పోరాటం, నియోజకవర్గ స్థాయిలో సంస్థాగత బలం, స్థానిక నాయకత్వం కీలకం. కాంగ్రెస్, బిఆర్ఎస్ మధ్య జరిగే రాజకీయ మార్పుల్లో బీజేపీకి లభించే స్థలం ఎంత అన్నది 2028 నాటికి తేలుతుంది.

మూడు పార్టీలకూ సందేశం ఒక్కటే, హామీల కంటే అమలు, ప్రచారం కంటే పనితీరు, విమర్శల కంటే ప్రత్యామ్నాయ విధానం. తెలంగాణ ఓటరు పథకాలను స్వీకరించవచ్చు. హామీలను వినవచ్చు. కానీ చివరికి తన అనుభవంతోనే తీర్పు ఇస్తాడు. 2028లో డేంజర్ బెల్ ఎవరికి మోగుతుందో ముందే చెప్పలేం. కానీ ఆ గంట మోగించే అధికారం మాత్రం పార్టీల చేతిలో లేదు. ప్రజల చేతిలోని ఓటులో ఉంది. అందుకే మూడు పార్టీలూ ప్రజలు మమ్మల్ని ఎందుకు ఎన్నుకోవాలి? అని ఇప్పటి నుంచే తమను తాము ప్రశ్నించుకోవాలి, దానికి సమాధానం ప్రసంగాల్లో కాదు, పాలనలో, పనితీరులో, విశ్వసనీయతలో కనిపించాలి. ఎందుకంటే తెలంగాణ ఓటరు మౌనంగా ఉంటాడు. కానీ ఎన్నికల రోజున ఆ మౌనం తీర్పుగా మారుతుంది.

అభివృద్ధి పనులపై ఎం.ఎం.సి కమిషనర్‌తో ఎమ్మెల్యే బి.ఎల్.ఆర్ భేటీ

ఉప్పల్, సెప్టెంబర్ 22: ఉప్పల్ నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనులపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ విజయ్ కృష్ణారెడ్డిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి చర్చించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారులు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి పనులపై కమిషనర్‌తో ఎమ్మెల్యే వివరంగా చర్చించారు. ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు సూచించారు.

రూ.58 లక్షలతో బి.టి రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం

ఉప్పల్, సెప్టెంబర్ 22: స్నేహపురి కాలనీ మెయిన్ రోడ్డులో రూ.58 లక్షల వ్యయంతో చేపట్టనున్న నూతన దీ రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు ఈరోజు ప్రారంభించారు. కాలనీ వాసుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ఈ పనులను చేపట్టినట్లు తెలిపారు. నాణ్యతా ప్రమాణాలతో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్నేహపురి కాలనీ ప్రెసిడెంట్ ఎం.భూపాల్ రెడ్డి, అడ్వైజర్ డా.కే.జే.యన్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ యాదవ రెడ్డి, ట్రెజరర్ బి.వెంకటస్వామితో పాటు సభ్యులు శ్రీకర్ రెడ్డి, జ్ఞానస్వరూప్ రెడ్డి, రవీందర్ రెడ్డి, రమేష్, సోమశేఖర్ మరియు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ మరియు మేడల మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ఎనలేనివి

డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కృష్ణారెడ్డి...

కుషాయిగూడ, సెప్టెంబర్ 22(స్టార్ న్యూస్) : తమ ఆరోగ్యాలను లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్యం కోసం రాత్రింబగళ్లు కృషి చేస్తున్న పారిశుద్ధ కార్మికుల కు లయన్స్ క్లబ్బులు ఎల్లప్పుడూ అండగా ఉంటాయని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ 320సి గవర్నర్ లయన్ కల్లం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పర్యావరణ వారోత్సవాలను పురస్కరించుకొని లయన్స్ క్లబ్ గవర్నర్ కృష్ణారెడ్డి ఆదేశానుసారం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ భాగ్యనగర్ గ్రీన్ సిటీ, వివిఎస్ ట్రస్ట్ చైర్మన్ లయన్ వడ్లోజు జ్యోతిర్మయ చారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మొక్కల నాటే కార్యక్రమానికి ఆయన తోపాటు కుషాయిగూడ ఎస్.హెచ్.ఓ ఎల్.భాస్కర్ రెడ్డి, జవహర్ నగర్ ఎస్.హెచ్.ఓ సైదులు విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాప్రా సర్కిల్ సాకేత్ టవర్స్ జైజవాన్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులకు గొడుగులను పంపిణీ చేశారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అత్యంత ముఖ్యమైన సేవా కార్యక్రమమని అన్నారు. ఎస్సై నీర్మాల వెంకన్న, వైస్ గవర్నర్లు మండా సురేష్, శేఖర్ రెడ్డి, ఆర్ సి శ్రీనివాసరెడ్డి, సెక్రెటరీ కళ్లెం మోహన్ రెడ్డి, అధ్యక్షులు కలకొండ బిక్షపతి, మహంకాళి నరసింహ చారి, విజయ్ గౌడ్, అనంతలక్ష్మి, ప్రియాంక, జిహెచ్ఎంసి, పర్యావరణ శాఖ అధికార సిబ్బంది పాల్గొన్నారు.

కాప్రా సర్కిల్ ఆధ్వర్యంలో విద్యార్థుల స్వచ్ఛభారత్

సైనిక్ పురి, సెప్టెంబర్ 22: స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతాహి సేవ అనే నినాదంతో మంగళవారం కాప్రా సర్కిల్ ప్రాంతంలోని విజయ పబ్లిక్ స్కూల్ ఎన్.సి.సి విద్యార్థినీ విద్యార్థులు, మరియు కుషాయిగూడ జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినీ విద్యార్థులు శ్రమదానముతో పాఠశాల ప్రాంగణ పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డి.ఈ సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ రవి, సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్, ఎస్.ఎఫ్ఏలు మంజుల, లక్ష్మి, రాంకీ సర్కిల్ ఇంచార్జ్ నవీన్ రెడ్డి, విజయ హై స్కూల్ ప్రిన్సిపల్ రాజేష్, జెడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రతివారు వారానికి రెండు గంటలు శ్రమ దానం చేయడం వలన పరిసరాల పరిశుభ్రం, ప్రజారోగ్యం మెరుగై సమాజం మరియు దేశం ముందడుగులో ఉండే అవకాశం ఉందని ఈ సందర్భంగా ప్రభుత్వ నినాదాన్ని ప్రజలకు తెలియజేస్తూ అందరూ సహకరించి ముందుకు వెళ్లాలని కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవీంద్రసాగర్ కోరారు.

నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

తార్నాక, సెప్టెంబర్ 22: ఓల్డ్ నాచారంలో నేతాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం విక్రమ్ ఆదిత్య సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంతకుముందు విక్రమ్ ఆదిత్య దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ యూత్ క్లబ్ సభ్యులు గణేష్ ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం గర్వంగా ఉందన్నారు. సుమారు వెయ్యి మందికి అన్నప్రసాద వితరణ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు ఎం .హారిక, ఉపాధ్యక్షులు టి.శశిధర్, లయన్ ఝాన్సీ, ఎం.విక్రమాదిత్య, శుభోదయం యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు వి.చందు, కె.సాయి గౌడ్, వి.రాజేష్ గౌడ్, కె.విజయ్ చందర్, వి.సందీప్ గౌడ్, వి.సాయిరామ్, కె.సత్యమయ్య, ఎ.శివరాజ్, భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఫాతిమా వృద్ధాశ్రమాన్ని సందర్శించిన ఎ. శ్రీదేవి

క్రైమ్ బ్యూరో చీఫ్, అమీర్ హుస్సేన్

హైదరాబాద్‌లోని నాంపల్లి సెషన్స్ డివిజన్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (ఇూూూ) కార్యదర్శి శ్రీమతి ఎ. శ్రీదేవి, హైదరాబాద్‌లోని ఫలక్‌నుమాలో ఉన్న ఫాతిమా వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో, ఆమె అక్కడ నివసిస్తున్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆశ్రమ ఇన్‌ఛార్జ్ మరియు హైకోర్టు న్యాయవాది అయిన శ్రీ సయ్యద్ అబ్దుల్ వషీ మరియు సిబ్బంది నుండి అక్కడి వసతులు, ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు మరియు పరిశుభ్రత ప్రమాణాల గురించి వివరాలు సేకరించారు. అక్కడ అందుతున్న సేవలను పరిశీలించిన తర్వాత, శ్రీమతి ఎ. శ్రీదేవి వృద్ధుల అవసరాలు మరియు సమస్యల గురించి స్వయంగా తెలుసుకున్నారు. వృద్ధులకు గౌరవప్రదమైన జీవనం, భద్రత, మంచి ఆరోగ్యం మరియు మానసిక ప్రశాంతత లభించేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె నొక్కి చెప్పారు.

శ్రీమతి ఎ. శ్రీదేవి ఆశ్రమ ఇన్‌ఛార్జ్ మరియు సిబ్బందితో కలిసి వృద్ధులతో సహపంక్తి భోజనం చేశారు. వారితో కలిసి భోజనం చేయడం ద్వారా ఆమె వారి పట్ల ఆప్యాయతను మరియు అనుబంధాన్ని చాటుకున్నారు.

ఆమె వృద్ధుల హక్కులు, వారికి లభించే చట్టపరమైన రక్షణలు మరియు ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయ సహాయం అవసరమైన వృద్ధులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందించబడుతుందని ఆమె వారికి తెలియజేశారు. ఆస్తి, వారసత్వ హక్కులు లేదా కుటుంబ సభ్యుల నుండి నిర్లక్ష్యం మరియు వేధింపులకు సంబంధించిన సమస్యలు ఎదురైతే, వృద్ధులు సంబంధిత న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించాలని సూచించారు. అవసరమైనప్పుడు న్యాయ సహాయం, కౌన్సెలింగ్ మరియు ఇతర సేవలను అందించడానికి ఇూూూ (జిల్లా న్యాయ సేవాధికార సంస్థ) సిద్ధంగా ఉందని తెలిపారు.

ఆశ్రమ ఇన్‌ఛార్జ్ మరియు హైకోర్టు న్యాయవాది అయిన శ్రీ సయ్యద్ అబ్దుల్ వషీ మరియు సిబ్బంది, అక్కడ వృద్ధులకు అందిస్తున్న సేవల గురించి వివరించారు. వృద్ధుల పట్ల సిబ్బంది చూపిస్తున్న శ్రద్ధ మరియు సంరక్షణను శ్రీమతి ఎ. శ్రీదేవి అభినందించారు.

ఈ కార్యక్రమంలో వృద్ధుల అనుభవాలు మరియు అవసరాలను తెలుసుకోవడానికి వారితో సమయం గడపడం ద్వారా, వారిలో ఆప్యాయత మరియు భరోసా భావనను పెంపొందించారు. ప్రభుత్వ మరియు న్యాయ సేవా సంస్థల ద్వారా లభించే పథకాలు మరియు సేవలు వృద్ధుల సంక్షేమం కోసం వారికి చేరేలా చూడాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పబడింది.

ఉపాధ్యాయులపై గొడ్డలి పార్టీ దాడి సమాజానికే మచ్చ

- మంత్రి కొండపల్లి

అమరావతి, సెప్టెంబర్ 22 : ఉపాధ్యాయులపై గొడ్డలి పార్టీ నాయకులు దాడి చేయడం సమాజానికే మచ్చ అని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత మరియు సంబంధాల శాఖ మంత్రి శ్రీ కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. విజయవాడలోని 'శాప్' (ూూూ) కార్యాలయం వద్ద మెగా డీఎస్సీ స్పోర్ట్స్ కోటా కింద పారదర్శకంగా ఉద్యోగాలు సాధించి వినతిపత్రం ఇచ్చేందుకు వచ్చిన ఉపాధ్యాయులు, క్రీడా ప్రాధికార సంస్థ ఉద్యోగులపై వైసీపీ గూండా మూకలు జరిపిన భౌతిక దాడిని మంత్రి కొండపల్లి తీవ్రంగా ఖండించారు. విద్యాబుద్ధులు నేర్పుతూ విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులపై వైసీపీ రౌడీ షీటర్లు, అల్లరి మూకలతో రాళ్లు, కోడిగుడ్లు, బాటిళ్లతో దాడి చేయించడం, బూతులతో విరుచుకుపడటం గొడ్డలి పార్టీ దిగజారుడు తనానికి నిదర్శనం అన్నారు. తమ భవిష్యత్తు కోసం కష్టపడి ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులను భయాందోళనలకు గురిచేయడం అత్యంత అమానుషం అని మంత్రి తీవ్రంగా ఖండించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుద్యోగ యువత కలలను నెరవేరుస్తూ మెగా డీఎస్సీ ద్వారా 16 వేల నియామకాలను అత్యంత పారదర్శకంగా పూర్తి చేసిందన్నారు. స్పోర్ట్స్ కోటా సహా ప్రతీ నియామకం చట్టబద్ధంగా, మెరిట్ ఆధారంగానే జరిగిందని.. ఆధారాల్లేని ఆరోపణలతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలోకి అడుగుపెట్టిన అభ్యర్థుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని చూడటం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు.

ఉద్యోగాలు సాధించిన ఉపాధ్యాయులు, క్రీడాకారులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని.. కూటమి ప్రభుత్వం మీ ఆత్మగౌరవాన్ని, రక్షణను కాపాడేందుకు పూర్తిగా కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడానికి మార్గాలు ఉంటాయి కానీ, శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకుని హింసకు పాల్పడితే ప్రభుత్వం ఉపేక్షించే ప్రసక్తి లేదని మంత్రి తేల్చిచెప్పారు.

నిమ్స్ సూపరింటెండెంట్ నోరి లక్ష్మి భాస్కర్‌పై అక్రమ ఆస్తుల కేసు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

హైదరాబాద్‌లోని నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (చీ×మీ)లో అదనపు మెడికల్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న శ్రీ నోరి లక్ష్మి భాస్కర్ (తండ్రి పేరు: సత్యనారాయణ, వయస్సు: 56 ఏళ్లు, నివాసం: ఫ్లాట్ నం. 811, ఎ-బ్లాక్, కల్పతరు అపార్ట్‌మెంట్స్, ఎర్రగడ్డ, హైదరాబాద్)పై అక్రమ ఆస్తుల కేసు నమోదైంది. తన ఉద్యోగ కాలంలో అవినీతి పద్ధతులు మరియు అక్రమ మార్గాల ద్వారా తన తెలిసిన ఆదాయ వనరులకు మించి ఆస్తులను కూడబెట్టినట్లు ఆరోపణలు రావడంతో ఈ కేసు నమోదు చేశారు.

అవినీతి నిరోధక చట్టం-1988 (2018 సవరణతో)లోని సెక్షన్లు 13(1)(ఎ) మరియు 13(2) ప్రకారం ఇది శిక్షార్హమైన నేరం కావడంతో, 22-09-2026న ఆయన నివాసంలోనూ, అలాగే ఆయన బంధువులు, స్నేహితులు, బినామీలు మరియు ఇతర సన్నిహితులకు చెందిన ఏడు ఇతర ప్రదేశాలలోనూ సోదాలు నిర్వహించారు. ఈ సోదాల సమయంలో... ఒక హై-రైజ్ గేటెడ్ కమ్యూనిటీలో 4-బెడ్‌రూమ్ ఫ్లాట్, కూకట్‌పల్లిలోని హై-రైజ్ గేటెడ్ కమ్యూనిటీలో రెండు 3-బెడ్‌రూమ్ ఫ్లాట్లు, మాణికొండ-పేట్‌బషీరాబాద్-కూకట్‌పల్లి ప్రాంతాలలో ఐదు 2-బెడ్‌రూమ్ ఫ్లాట్లు, యాదాద్రి-నందిగామ-షమీర్‌పేట్ ప్రాంతాలలో నాలుగు ఖాళీ స్థలాలు (ప్లాట్లు), విశాఖపట్నం నగరంలో 800 చదరపు గజాల ఖాళీ స్థలం, రూ. 41,00,000 బ్యాంక్ నిల్వలు, రూ. 12,00,000 పోస్టాఫీసు డిపాజిట్లు, ప్రైవేట్ ఆర్థిక సంస్థలలో రూ. 35,00,000 పెట్టుబడులు, మ్యూచువల్ ఫండ్స్‌లో రూ. 29,55,000 పెట్టుబడులు, సుమారు 517.8 గ్రాముల బరువున్న బంగారు ఆభరణాలు, నాలుగు కార్లు (జాగ్వార్, ఆడి, టాటా నెక్సాన్), నాలుగు ద్విచక్ర వాహనాలు (రాయల్ ఎన్‌ఫీల్డ్, వెస్పా, యాక్టివా, యమహా) మరియు రూ. 5,00,000 విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు గుర్తించారు. ఈ ఆస్తుల మొత్తం విలువ రూ. 6,13,00,000గా ఉంది. చరాస్తులు మరియు స్థిరాస్తుల మార్కెట్ విలువ, సంబంధిత పత్రాలలో పేర్కొన్న విలువ కంటే అనేక రెట్లు ఎక్కువగా ఉండవచ్చు.

అంతేకాకుండా, ఇౄ (డెట్ రికవరీ ట్రిబ్యునల్) వద్ద వివాదంలో ఉన్న ఒక ఫ్లాట్‌ను కొనుగోలు చేయడానికి ఆయన రూ. 1,30,00,000/- పెట్టుబడి పెట్టినట్లు తెలిసింది. అలాగే, వివిధ వ్యక్తులకు చేతి అప్పుల (ష్ఘుఅస శ్రీఘుఅం) రూపంలో మరో రూ. 1,33,00,000/- ఇచ్చారు.

అదనపు ఆస్తులకు సంబంధించిన తదుపరి పరిశీలన కొనసాగుతోంది. ఈ కేసు దర్యాప్తు దశలో ఉంది.

సెప్టెంబర్ 26న విజయవాడలో జాబ్ మేళా

14 ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు .. జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

విజయవాడ: సెప్టెంబర్ 22, 2026: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో సెప్టెంబర్ 26వ తేదీ ఉదయం 9:00 గంటలకు విజయవాడ కేబిన్ కాలేజ్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 14 ప్రముఖ కంపెనీలు పాల్గొని వివిధ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నాయని తెలిపారు. జాబ్ మేళాలో పాల్గొనేందుకు 10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, బీటెక్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుంచి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు అర్హులని అధికారులు తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు ఉద్యోగాన్ని బట్టి నెలకు రూ.12,000 నుంచి రూ.50,000 వరకు వేతనం, ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. ఆసక్తి మరియు తగిన అర్హతలు కలిగిన అభ్యర్థులు ముందుగా https://naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో తమ పూర్తి వివరాలతో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. జాబ్ మేళాకు హాజరయ్యే అభ్యర్థులు బయోడేటా, ఆధార్ కార్డు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్, పాన్ కార్డు, విద్యార్హతలకు సంబంధించిన సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలు వెంట తీసుకురావాలని తెలిపారు. జాబ్ మేళాకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 9700092606, 9700025833, 8712495530 సెల్ నంబర్ల నందు సంప్రదించవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.

పారిశ్రామిక ప్రతిభకు ప్రాంతీయ పట్టం

అక్టోబర్ 16న విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సు

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అద్భుత అవకాశం

అన్ని విధాల సహాయసహకారాలు అందించేందుకు సిద్ధం

ఎంవోయూలతో ఎంఎస్ఎంఈలకు పెద్దఎత్తున అందనున్న ప్రోత్సాహం

కలెక్టర్ల సన్నద్ధత సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర ఏ 2047 ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా విశాఖపట్నంలో నవంబర్ 12, 13 తేదీల్లో 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు జరగనున్న నేపథ్యంలో దీనికి ముందు విశాఖపట్నం, కాకినాడ, అమరావతి అనంతపురం, తిరుపతి ప్రాంతీయ సదస్సులు జరగనున్నాయని ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. అక్టోబర్ 16న విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సు జరగనుందని.. ఈ సదస్సు విజయానికి ఎనిమిది జిల్లాల కలెక్టర్లు, అధికారుల సమష్టి కృషి, సమన్వయంతో కృషిచేయనున్నట్లు వెల్లడించారు.

మంగళవారం అమరావతి ప్రాంతీయ సదస్సు సన్నద్ధత సమావేశం వర్చువల్‌గా జరగ్గా.. ఈ వీసీకి జిల్లా కలెక్టర్, అమరావతి ప్రాంతీయ సదస్సు మెంబర్ కన్వీనర్ డా. జి.లక్ష్మీశ కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్ నుంచి హాజరయ్యారు. అదేవిధంగా గుంటూరు కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ, పల్నాడు కలెక్టర్ డా. కృతికా శుక్లా, మార్కాపురం కలెక్టర్ ఎం.విజయ సునీత, ప్రకాశం కలెక్టర్ పి.రాజాబాబు, ఏలూరు కలెక్టర్ కె.వెట్రిసెల్వి, బాపట్ల కలెక్టర్ డా. వి.వినోద్ కుమార్, కృష్ణా కలెక్టర్ డి.కె.బాలాజీ పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అమరావతి ప్రాంతీయ సదస్సుకు ఆయా జిల్లాల నుంచి చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. జిల్లాల ప్రత్యేకతలు, విశిష్ట వనరులు, అవకాశాలకు అనుగుణంగా పెట్టుబడులు, పారిశ్రామిక అభివృద్ధి, ఎంఎస్ఎంఈల భాగస్వామ్యం, స్థానిక పరిశ్రమల ప్రోత్సాహం, విద్యా--పరిశ్రమల అనుసంధానంపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడలో అమరావతి ప్రాంతీయ సదస్సును పెద్దఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

లిప్రాంతీయ సదస్సులతో వ్యూహాత్మక ప్రయోజనాలు: విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు ముందుగా ప్రాంతీయ సదస్సులను నిర్వహించడం ద్వారా పలు వ్యూహాత్మక ప్రయోజనాలను సాధించవచ్చని.. ప్రాంతాల వారీగా ఉన్న ప్రత్యేక పారిశ్రామిక సామర్థ్యాలను వెలికితీయడం, సమతుల్య ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడం, అనుబంధ పరిశ్రమలు--రంగాల అభివృద్ధికి ఊతమివ్వడంతో పాటు పెట్టుబడులను వివిధ ప్రాంతాలకు విస్తరించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. ఎంఎస్ఎంఈలు, స్థానిక పరిశ్రమలను పెట్టుబడిదారులతో అనుసంధానం చేయడం, స్థానిక భాగస్వామ్య వర్గాల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, విద్యాసంస్థలతో పారిశ్రామిక సహకారాన్ని బలోపేతం చేయడం వంటి లక్ష్యాలను ప్రాంతీయ సదస్సుల ద్వారా సాధించవచ్చన్నారు. పరిశ్రమలకు అవసరమైన భూములతో పాటు పారిశ్రామిక విధానాల ద్వారా అవసరమైన చేయూత అందించనున్నట్లు తెలిపారు.

తుఫాను నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

జిల్లాలో టోల్ ఫ్రీ నెంబర్ 08922-236947 ఏర్పాటు

రాత్రి సమయాలలో ప్రయాణాలు చేయకపోవడం మేలు

రెవెన్యూ, పోలీసు, వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలి

పాఠశాలలకు సెలవులు, చిన్నారులు జాగ్రత్త

మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారు

విజయనగరం, సెప్టెంబర్ 22,

బంగాళాఖాతంలో వాయుగుండం ఏర్పడటంతో భారీ తుఫాను నేపథ్యంలో విజయనగరం జిల్లా ప్రజలంతా జాగ్రత్తలు పాటించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. గత రెండు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు కూడా అధికార యంత్రాంగానికి సహకరించాలన్నారు. తీరం దాటి వెళ్లే వరకు మరో రెండు రోజులపాటు బుధ, గురువారాలలో కూడా భారీ నుంచి అతి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అందిస్తున్న వివరాల ప్రకారం అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని, ఎటువంటి మానవ, పశు ప్రాణ నష్టాలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. బుధవారం పాఠశాలలన్నిటికీ విద్యాశాఖ ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సెలవులు ప్రకటించారని, ప్రభుత్వ పాఠశాలలతో పాటు, ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు వారు విద్యాశాఖ అధికారుల సూచనలను పాటించాలని ఆదేశించారు. అలాగే ఇంటి వద్ద ఉన్న చిన్నారులు కాలవలు, వాగులు, ప్రాజెక్టులు వద్దకు వెళ్లకుండా పెద్దలు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులకు సూచించారు. వరద ప్రవాహాన్ని వీక్షించటానికి ఇష్టపడుతూ అనేకమంది పెద్దవాళ్ల సైతం పిల్లలను వెంటబెట్టు తీసుకువెళతారని సరదా విషయం ప్రాణాపాయం కాకూడదంటే తప్పనిసరిగా సురక్షితంగా ఉండటమే మేలని మంత్రి కొండపల్లి సూచించారు. ముఖ్యంగా విజయనగరం

జిల్లాలో తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఒక ప్రత్యేకమైన టోల్ ఫ్రీ నెంబర్ను 08922-236947 అందుబాటులో ఉంచడం జరిగిందని

అత్యవసర సమయాలలో ప్రజలు మండల కేంద్రాలలో ఏర్పాటుచేసిన అధికారులకు సమాచారం అందించాలన్నారు. అలాగే మత్స్యకారులు తుఫాను తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా వేటకు వెళ్ళవద్దని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. అలాగే రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి వచ్చే వరద నీరు వంతెనలు లేని చోట రోడ్లపై నుండి కూడా ప్రవహిస్తుందని, కనుక వాహనదారులంతా అప్రమత్తంగా ఆచితూచి వ్యవహరిస్తూ రాకపోకలు సాగించాలని, రాత్రి సమయాలలో ప్రయాణాలు వాయిదా వేసుకోవటం మేలని మంత్రి తెలిపారు. అధికారుల సూచనలతో ప్రమాదకరమైన రహదారులలో ప్రయాణాలు నిలుపుదల చేయడం జరిగిందని వాహనదారులు గమనించాలన్నారు. రెవిన్యూ, పోలీసు, విపత్తు నిర్వహణ శాఖలు వరద నివారణ, జాగ్రత్త చర్యలు తీసుకుంటారని, ముఖ్యంగా వైద్యశాఖ వరద ప్రవాహ కారణంగా ఎటువంటి అంటురోగాలు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. వాతావరణ హెచ్చరికలను, ప్రభుత్వ సూచనలను, అధికారుల మాటలను ప్రజలంతా తప్పనిసరిగా పాటించడం ద్వారా నష్టాలను నివారించవచ్చని, ప్రాణాలు కాపాడుకోవచ్చని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

భారీ వర్షాలపై కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ కేంద్రం

9154970454 నంబరుతో ఏర్పాటు

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా జిల్లాలోనూ వివిధ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు కూడా క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.

ఈ మేరకు మంగళవారం కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు. వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు, వాగులు, కాలువల పరిసరాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ సహాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి 24 గంటలూ పనిచేసేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేంద్రంలో రెవెన్యూ, వ్యవసాయం, విద్యుత్తు, వైద్య ఆరోగ్యం, పౌర సరఫరాలు తదితర శాఖల సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. వర్షాలు, వరదలు, నీట ముంపు లేదా ఇతర అత్యవసర పరిస్థితులకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలు 91549 70454 కంట్రోల్ రూమ్‌కు తెలియజేయవచ్చన్నారు. సహాయం కోసం సంప్రదించాలన్నారు. గ్రామ, మండల, డివిజన్, జిల్లా స్థాయిలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్తు, ఆర్ అండ్ బీ తదితర శాఖల అధికారులు పటిష్ట సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రల్లా వేగంగా ముందుకు సాగుతోంది

మంత్రి కొలుసు పార్థసారథి

ఏలూరు/నూజివీడు, సెప్టెంబరు 22: నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో మంగళవారం రూ 1.22 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాలు శాఖ మంత్రి కొలుసు పార్థసారథి లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా గ్రామ ప్రజలు మంత్రి కొలుసు పార్ధసాధి ఘనస్వాగతం పలికారు. పేరుపేరున పలకరించి గ్రామ సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. మంగళహారతులను ఇచ్చి మంత్రి కొలుసు పార్థసాధి నుదుటున మహిళలు కుంకుమ తిలకం దిద్దారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాలు సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, మౌళిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతను ఇస్తోందని అన్నారు. నియోజక వర్గంలో అన్ని ప్రాంతాలు సమగ్ర వికాసం, మౌలికవసతులు కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామాల్లో ప్రజలు రవాణా, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన అంతర్గత రహదారులను యుద్ధప్రాతిపదికన నిర్మిస్తున్నామని అన్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు, నిధులు వినియోగంలో పారదర్శకత పాటిస్తూ ఎక్కడా రాజీలేకుంగా పనులు నిర్ణీత సమయంలోగా పూర్తి చెయ్యాలని అధికారులకు ఆదేశించారు.

27 వేల114 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

ఏలూరు, సెప్టెంబర్, 22: అక్టోబర్ నెలలలో జిల్లాలో 38 గ్రామాలలో 27 వేల 114 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి కి చెప్పారు. పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ, 22ఏ భూ సమస్యల పరిష్కారం, రీ సర్వే, రెవిన్యూ సమస్యలు, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, తదితర అంశాలపై రాష్ట్ర సచివాలయం నుండి మంగళవారం రాష్ట్ర భూపరిపాలన శాఖ ముఖ్య కమీషనర్ జి. జయలక్ష్మి రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఏ జయలక్ష్మి మాట్లాడుతూ అక్టోబర్ నెలలో పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి పటిష్టమైన ప్రణాళిక రూపొందించుకోవాలని, 22ఏ భూ సమస్యలపై అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా నిబంధనల ననుసరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రీ సర్వే పనులను నిర్దేశించిన లక్ష్యాల మేర పూర్తిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులపై ధరఖాస్తుదారుని కలిసి సమస్య తెలుసుకుని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

ఏలూరు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో జిల్లాలో 32 గ్రామాలలో 13 వేల 131 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ చేశామని, అక్టోబర్ నెలలలో జిల్లాలో 38 గ్రామాలలో 27 వేల 114 పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో 22ఏ భూ సమస్యలపై జూన్, 15వ తేదీ నుండి ఈనెల 21వ తేదీ వరకు 480 దరఖాస్తులు అందగా వాటిలో 210 దరఖాస్తులు పరిష్కరించామని, నిబంధనల మేరకు లేని 193 దరఖాస్తులను కారణాలు తెలియజేస్తూ తిరస్కరించామన్నారు. పెండింగ్ లో ఉన్న 77 దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో ధరఖాస్తుదారుని కలిసి సమస్య తెలుసుకుని నాణ్యమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వెట్రిసెల్వి తెలియజేసారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జె. అభిషేక్ గౌడ, ఇంచార్జ్ డిఆర్ఓ ఎం. ముక్కంటి, , నూజివీడు సబ్ కలెక్టర్ బి. వినూత్న, ఆర్డీఓ లు లక్ష్మీప్రసన్న, రమణ, ప్రభృతులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం పట్టణంలో టిడ్కో ఇళ్లను పరిశీలించిన చింతలపూడి ఎమ్మెల్యే

జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా: జంగారెడ్డిగూడెం పట్టణంలో నిర్మాణంలో ఉన్న టిడ్కో గృహాలను చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ సోమవారం పరిశీలించారు. పట్టణ శివారులోని మార్కండేయ పురం టిడ్కో లేఅవుట్ వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనుల పురోగతిని అధికారులను, కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. ప్రతి బ్లాక్ లోకి వెళ్లి నిర్మాణ నాణ్యత, మౌలిక సదుపాయాల కల్పన తీరును స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ... "గత ప్రభుత్వ హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణం గాలికి వదిలేసిందని కానీ కూటమి ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చడమే మన అందరి ప్రభుత్వ లక్ష్యం. అందుకే పనులను వేగవంతం చేశాం. ఎక్కడా నాణ్యత విషయంలో రాజీ పడొద్దు. మంచినీటి సరఫరా, డ్రైనేజీ, రోడ్లు, విద్యుత్ సదుపాయాలన్నీ పూర్తి స్థాయిలో ఉండాలి" అని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

డిసెంబర్ నాటికి పూర్తి చేసి అందజేస్తాం

లబ్ధిదారులు ఎన్నో ఏళ్లుగా ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని, వారి ఎదురుచూపులకు డిసెంబర్ తో తెరపడుతుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. "డిసెంబర్ నాటికి మిగిలిన పనులన్నీ 100% పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందజేస్తాం. దీనికి సంబంధించి అధికారులకు డెడ్ లైన్ పెట్టాం. ప్రతి వారం పురోగతిపై నివేదిక ఇవ్వాలి" అని అన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్, టిడ్కో డీఈ, ఏఈలు, కూటమి నాయకులు, స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

సాంస్కృతిక రంగానికి నిర్దిష్ట విధానం ప్రకటించాలి

అఖిలపక్ష కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

విజయవాడ సెప్టెంబర్ 22,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తక్షణమే నిర్దిష్టమైన సాంస్కృతిక విధానం ప్రకటించి అనేక కళలకు జీవం పోయాలని అఖిలపక్ష కళాకారుల రౌండ్ టేబుల్ సమావేశం అభిప్రాయపడింది. అంతరించిపోతున్న అనేక జానపద పౌరాణిక గ్రామీణ కళల్ని కాపాడుకోవడానికి ప్రభుత్వం ఒక విధానాన్ని ప్రకటించాలని సమావేశం అభిప్రాయపడింది. వివిధ జిల్లాల నుంచి విభిన్న కళా రంగాలలో ఉన్న కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి చంద్రనాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య సినీ నటులు నాటక కళాకారులు నాయుడు గోపి, రంగస్థలం నటులు బొబ్బిల్లపాటి సాయి తదితర కళాకారులు పాల్గొన్నారు. రౌండ్ టేబుల్ సమావేశంలో ఈశ్వరయ్య మాట్లాడుతూ సాంస్కృతిక రంగాన్ని సరియైన ఆలోచన విధానంతో ప్రభుత్వం అనుసరించకపోవడం వలన ఆంధ్ర రాష్ట్రంలో అనేక జానపద పౌరాణిక గ్రామీణ కళలు అంతరించిపోతున్నాయని వాటిని కాపాడుకోవడానికి ప్రభుత్వం తక్షణమే 500 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సమాజానికి కళాకారులు చాలా అవసరం అన్నారు. నాయుడు గోపి మాట్లాడుతూ ప్రభుత్వం స్పందించకపోతే కచ్చితంగా పోరాటం చేయాలన్నారు. బొబ్బిళ్ల పాటి సాయి మాట్లాడుతూ పాలకులు కళారంగాన్ని చాలా చిన్నచూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రద్దు చేయబడిన కళాకారుల పెన్షన్ను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు. అవసరమైతే తాను దీక్షకు పూనుకుంటానన్నారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి చంద్ర నాయక్ చిన్నం పెంచలయ్యలు మాట్లాడుతూ క్రీడాకారులకు ఇస్తున్న రిజర్వేషన్స్ సౌకర్యాన్ని కళాకారులకు కూడా విద్యా ఉద్యోగాలలో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రాబోయే కాలంలో కళాకారుల సంక్షేమానికి సాంస్కృతిక విధానం కోసం కళాకారులందరిని కలుపుకొని పోరాటానికి కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజానాట్య మండలి అనేక దఫాలుగా కళాకారుల పక్షాన పోరాటాలు నిర్వహించిందన్నారు. నంది నాటకోత్సవాలలో జానపద గ్రామీణ గేయ కళాకారులకు కూడా నంది పోటీలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, ప్రజానాట్యమండలి జాతీయ నాయకులు ఘని, గుంటూరు కళాపరిషత్ కార్యదర్శి బి పూర్ణ, జానపద కళాకారుల సంఘం నాయకులు ఎల్ ఆర్ కృష్ణ బాబు, గణపతి హృదయ రాజు, డప్పు కళాకారుల సంఘం నాయకులు మారెళ్ళ శ్రీనివాస్, క్రాంతి, అరుణోదయ శ్రీనివాస్, ప్రజానాట్య మండలి నాయకులు ఆర్ రామకృష్ణ, ఆర్ పిచ్చయ్య, మహంతి లక్ష్మణరావు, ఎస్ కే నజీర్, బైరా పట్నం రామకృష్ణ, వి నాగరాజు, శివయ్య, ఆరేటి రామారావు, అప్పన్న, సీతారాం ప్రసాద్, శ్యామల్ టీవీఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఈగిల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య ఐపిఎస్, మాదక ద్రవ్యాల నియంత్రణకు గుర్తింపుగా జాతీయ స్థాయి అవార్డు

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్

భవిష్యత్ తరాలను మాదక ద్రవ్యాల ముప్పు నుండి కాపాడటమే లక్ష్యం: డీజీపీ సి.వి. ఆనంద్

హైదరాబాద్, సెప్టెంబర్ 22: మాదకద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ శాఖ మరోసారి జాతీయ స్థాయిలో తన పనితీరును ప్రదర్శించింది. తెలంగాణ ఈగిల్ ఫోర్స్ డైరెక్టర్ సందీప్ శాండిల్య నాయకత్వంలో చేపట్టిన సమన్వయ చర్యలు, దర్యాప్తులు, నివారణ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుండి గుర్తింపు లభించింది.

మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈగిల్ ఫోర్స్ డైరెక్టర్ జాతీయ స్థాయి అవార్డును అందుకున్నారు.

సెప్టెంబర్ 22, 23 తేదీలలో న్యూఢిల్లీలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో ఆధ్వర్యంలో జరుగుతున్న మూడవ జాతీయ యాంటీ-నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ (ఎఎన్‌టిఎఫ్) అధిపతుల సదస్సు సందర్భంగా ఈ గుర్తింపును ప్రకటించారు.

దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టే వ్యూహాలు, రాష్ట్రాల మధ్య సమన్వయం, దర్యాప్తు సామర్థ్యాలను బలోపేతం చేయడం, మాదకద్రవ్యాల నియంత్రణ వ్యవస్థను మెరుగుపరచడం వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చిస్తున్నారు.

ఏడు పారామితులలో ఈగిల్ ఫోర్స్ రాణించింది

కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఏడు ప్రధాన పారామితుల ఆధారంగా వివిధ రాష్ట్రాల యాంటీ-నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్‌ల పనితీరును అంచనా వేశారు. తెలంగాణ ఈగిల్ ఫోర్స్ ఈ క్రింది పారామితులలో 80 శాతానికి పైగా స్కోర్ చేసింది:

1. నిఘా కార్యకలాపాలు
2. సింథటిక్ డ్రగ్ నియంత్రణ
3. ప్రాసిక్యూషన్
4. డిమాండ్ మరియు హాని తగ్గింపు
5. సమన్వయం మరియు సామర్థ్య పెంపు
6. పరిశోధన మరియు విశ్లేషణ
7. పరిపాలన మరియు లాజిస్టిక్స్

ప్రాసిక్యూషన్ ప్రక్రియను మరింత బలోపేతం చేయడానికి తెలంగాణలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. చట్టపరమైన సోదాలు, న్యాయ విశ్లేషణ, సాక్షుల రక్షణ మరియు ప్రాసిక్యూషన్ సహాయం వంటి రంగాల కోసం ప్రత్యేక సెల్‌లను ఏర్పాటు చేశారు.

జిల్లాల్లో మాదకద్రవ్యాల నియంత్రణ చర్యలపై DGP సమీక్ష

మాదకద్రవ్యాల నియంత్రణకు అత్యధిక ప్రాధాన్యతనిస్తున్న ఐపీఎస్ సి.వి. ఆనంద్, 'ఈగిల్ ఫోర్స్' (EAGLE Force) అధికారులతో పలు సమీక్షా సమావేశాలు నిర్వహించారు. వివిధ జిల్లాల్లో పర్యటించిన సందర్భంగా, మాదకద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన జిల్లా ఎస్పీలు మరియు యూనిట్ అధికారులను ఆదేశించారు.

ఈ ప్రయత్నాలలో భాగంగా, క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, కేసుల దర్యాప్తు, నిందితులపై చర్యలు మరియు ప్రాసిక్యూషన్ వంటి అంశాలలో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారు.

భవిష్యత్ తరాలను రక్షించడమే లక్ష్యం

మాదకద్రవ్యాల ముప్పు బారిన పడకుండా భవిష్యత్ తరాలను రక్షించడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఐపీఎస్ సి.వి. ఆనంద్ పేర్కొన్నారు. మాదకద్రవ్యాలు యువత, ముఖ్యంగా పిల్లల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతాయని హెచ్చరించిన ఆయన, వీటి నియంత్రణలో పోలీస్ శాఖ మరింత కఠినమైన విధానాన్ని అవలంబించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలను అందుకోవడంలో ఈగిల్ ఫోర్స్, జిల్లా పోలీస్ విభాగాలు మరియు ఇతర సంబంధిత శాఖల సమన్వయ కృషిని ఐపీఎస్ అభినందించారు.

జాతీయ స్థాయిలో తెలంగాణ ఈగిల్ ఫోర్స్‌కు గుర్తింపు లభించడంలో కృషి చేసిన అధికారులు మరియు సిబ్బందిని ఆయన అభినందించారు.

సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల నియంత్రణపై తెలంగాణ పోలీసుల దృష్టి

సైబర్ నేరాల నియంత్రణ మరియు మాదకద్రవ్యాల నిరోధక చర్యలు అనే రెండు కీలక రంగాలలో జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలిచామని తెలంగాణ పోలీస్ శాఖ ప్రకటించింది.

ఇతర రంగాలలోనూ పనితీరును మెరుగుపరిచేందుకు శాఖ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేస్తోంది. కొత్త జాతీయ క్రిమినల్ చట్టాల అమలుతో పాటు, ఐసీజేఎస్ (ఇంటర్‌ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్) మరియు సీసీటీఎన్‌ఎస్ (క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ & సిస్టమ్స్) వంటి వ్యవస్థల అమలుపై ప్రత్యేక దృష్టి సారించనున్నారు.

శాఖ యొక్క మొత్తం ర్యాంకింగ్ మరియు పనితీరును బలోపేతం చేసే లక్ష్యంతో, మెరుగుదల అవసరమైన అంశాలపై ప్రత్యేక కార్యక్రమాలు (స్పెషల్ డ్రైవ్స్) చేపడతామని మరియు పనితీరును నిరంతరం సమీక్షిస్తామని DGP తెలిపారు.

చిత్తడి నేలల సంరక్షణకు చర్యలు

గద్వాల, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

జిల్లాలోని చిత్తడి నేలల సంరక్షణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు. ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి చిత్తడి నేలల సంరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించిన కలెక్టర్, జల వనరుల హద్దులను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా గుర్తించి రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా అటవీశాఖ ఇన్‌చార్జి అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్ మధుమోహన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని చిన్న కుంటలు, చెరువులు, రిజర్వాయర్లు వంటి జల వనరుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 101 చిత్తడి నేలలను గుర్తించామని, వాటి విస్తీర్ణం, సరిహద్దులు, భౌగోళిక వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జల వనరుకు సంబంధించిన సమాచారం పకడ్బందీగా నమోదు కావాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో కొనసాగుతున్న భూ రీ-సర్వే కార్యక్రమాలతో చిత్త డి నేలల సర్వేను అనుసంధానం చేయాలని కలెక్టర్ సూచించారు. రీ-సర్వే జరుగుతున్న గ్రామాల్లో జల వన రుల హద్దులను కూడా నిర్ధారించడం ద్వారా ప్రక్రియ వేగ వంతం అవుతుందని తెలిపారు. సర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి సమగ్ర నివేదిక సమర్పించాలని అధికారులకు సూచించారు. చిత్తడి నేలల పరిధిలోని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి ప్రజల అభిప్రాయాలను సేకరించాలని కలెక్టర్ ఆదేశించారు. హద్దుల నిర్ధారణ సమయంలో ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజలకు పూర్తి అవగాహన కల్పిస్తూ పారదర్శకంగా సర్వే ప్రక్రియ నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో ప్రతి జల వనరును పరిశీలించి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా వివరాలను నమోదు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పరిష్కరించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా పనులు వేగవంతం చేయాలని తెలిపారు. చిత్తడి నేలల సంరక్షణ పర్యావరణ పరిరక్షణకు ఎంతో కీలకమని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. జీవ వైవిధ్య పరిరక్షణ, భూగర్భ జలాల సంరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా ఇవి దోహదపడతాయని తెలిపారు.

రామవరంలో భూ రీ-సర్వే పనుల పరిశీలన

కొత్తగూడెం, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

కొత్తగూడెం మండలం రామవరం రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ ఐఏఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సుజాతనగర్-రామవరం-గరీబ్‌పేట ట్రైజంక్షన్ వద్ద సర్వే పనుల పురోగతి, భూ హద్దులు, సర్వే నంబర్లు, భూముల విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. రామవరం పరిధిలో సుమారు 1,950 ఎకరాల భూమికి రీ-సర్వే నిర్వహించాల్సి ఉందని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ ఇప్పటికే చేపట్టినట్లు, అలాగే సుమారు 146 ఎకరాల అటవీ భూమి హద్దులను పరిశీలించినట్లు తెలిపారు. భూ రికార్డులను కచ్చితత్వంతో రూపొందించేందుకు ఈ ప్రక్రియ కీలకమని పేర్కొన్నారు. సర్వే నంబర్లు 23, 30, 31 ప్రాంతాల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన కలెక్టర్ అంకిత్, సర్వే నంబర్ 20లో పట్టా, అసైన్‌మెంట్, అటవీ భూములు కలిసి ఉన్నందున రికార్డుల ఆధారంగా హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని ఆదేశించారు.

పర్యాటక దినోత్సవానికి ఘన ఏర్పాట్లు

ములుగు, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జోర్జే హేమంత్ సహదేవరావు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ మేరకు జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, ఏర్పాట్లు, సమన్వయ చర్యలపై సమీక్ష నిర్వహించారు. పర్యాటక రంగ అభివృద్ధికి ఈ వేడుకలు ఉపయోగపడేలా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలని సూచించారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న కార్యక్రమాలపై పర్యాటక, విద్యా, పురావస్తు, అటవీ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమాల నిర్వహణలో ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. వేడుకలు ప్రజల్లో పర్యాటకంపై అవగాహన పెంచే విధంగా ఉండాలని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న పర్యాటక, చారిత్రక, ప్రకృతి సంపదను విస్తృతంగా ప్రజలకు పరిచయం చేసేలా కార్యక్రమాలు రూపొందించాలని కలెక్టర్ సూచించారు. స్థానిక పర్యాటక కేంద్రాల ప్రాధాన్యతను చాటిచెప్పే ప్రదర్శనలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు చెప్పారు. జిల్లాకు మరింత మంది పర్యాటకులను ఆకర్షించేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పర్యాటక రంగంపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సమావేశంలో నిర్ణయించారు. పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల భాగస్వామ్యంతో వ్యాసరచన, చిత్రలేఖనం, అవగాహన ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించే అంశాలపై చర్చించారు.

29 పాఠశాలలకు 190 ల్యాప్‌టాప్‌లు పంపిణీ

నారాయణపేట, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

పాఠశాల్లో అందుబాటులోకి వస్తున్న డిజిటల్ విద్యా వనరులను సద్వినియోగం చేసుకుని విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక సూచించారు. నారాయణపేట మండలంలోని జాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎస్ఆర్ డిజిటల్ అక్షరాస్యత కార్యక్రమంలో ఆమె పాల్గొని జిల్లాలోని 29 ఉన్నత పాఠశాలలకు 190 ల్యాప్‌టాప్‌లు, ఇతర డిజిటల్ విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లాలో విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సంస్థలు అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. జిల్లాలో విద్యార్థుల సంఖ్య, విద్యా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆధునిక విద్యా వనరులు అందించడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులపై ఆధారపడుతున్నందున వారికి మెరుగైన అవకాశాలు కల్పించడం అందరి బాధ్యత అని తెలిపారు. సేవా భారతి వంటి సంస్థలు సీఎస్ఆర్ నిధుల ద్వారా విద్యారంగానికి అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని కలెక్టర్ అన్నారు. గతంలో ప్రారంభమైన ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమం కొన్ని కారణాల వల్ల నిలిచిపోయినప్పటికీ, ప్రస్తుతం సమన్వయంతో మళ్లీ ప్రారంభమవడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కొత్త అవకాశాలను తీసుకువస్తాయని తెలిపారు. పాఠశాలలకు అందించిన ల్యాప్ టాప్‌లు, కంప్యూటర్లు, ఇతర డిజిటల్ వనరులను కేవలం భద్రపరచకుండా విద్యార్థుల అభ్యసనలో నిరంతరం వినియోగించాలని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులను సమర్థవంతంగా ఉపయోగించి విద్యార్థుల జ్ఞానాన్ని విస్తరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. డిజిటల్ విద్య ద్వారా బోధన మరింత ఆకర్షణీయంగా మారుతుందని అన్నారు. భవిష్యత్ విద్యా విధానాల్లో డిజిటల్ సాంకేతికత, కృత్రిమ మేధస్సు కీలక పాత్ర పోషించనున్న నేపథ్యంలో విద్యార్థుల్లో డిజిటల్ నైపుణ్యాలను పెంపొందించడం అత్యంత అవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థుల్లో భయం తొలగించి వాటిని వినియోగించే సామర్థ్యాన్ని పెంపొందించాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

వినయ్ భాస్కర్ ఘటనపై బీఆర్ఎస్ ఆగ్రహం

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ చీఫ్ విప్‌గా పనిచేసిన దాస్యం వినయ్ భాస్కర్‌పై వరంగల్‌లో పోలీసులు దాడి చేయడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమని అన్నారు.

ఎంజీఎం ఆసుపత్రిలో రోగుల పరిస్థితిని తెలుసుకునేందుకు వెళ్తున్న సమయంలో ఆయనను అడ్డుకోవడం, దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. దాస్యం వినయ్ భాస్కర్ వెంట పెద్ద సంఖ్యలో కార్యకర్తలు లేరని, శాంతియుతంగా వెళ్తున్న నాయకుడిపై పోలీసులు వ్యవహరించిన తీరు ప్రశ్నార్థకమని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై డీజీపీ తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ వ్యవహారం వెనుక ఎవరున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని చెప్పారు. పోలీసు వ్యవస్థపై తమకు గౌరవం ఉందని, అయితే అధికార దుర్వినియోగానికి పాల్పడిన వారిపై చర్యలు తప్పనిసరిగా ఉండాలని అన్నారు. గతంలో పోలీసుల హక్కుల కోసం కూడా బీఆర్ఎస్ నాయకత్వం పోరాటం చేసిందని గుర్తుచేశారు. వినయ్ భాస్కర్ ఘటనలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. జూరాల ప్రాజెక్టులో నీటి నిల్వలు ఉన్నప్పటికీ రైతులకు అవసరమైన నీటిని విడుదల చేయడం లేదని అన్నారు. సాగునీటి సమస్యతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు.

ఆందోల్‌కు క్రీడా అభివృద్ధి వరం

జోగిపేట, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

ఆందోల్ నియోజకవర్గానికి మరో భారీ అభివృద్ధి కానుక లభించింది. ఆందోల్-జోగిపేటలోని ఎన్‌టీఆర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం 10 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 21న జి.ఓ.ఆర్.టి. నెం.282 ద్వారా పరిపాలనా అనుమతులు జారీ అయ్యాయి. ఈ నిధులతో క్రీడా మౌలిక సదుపాయాలను మరింత ఆధునికీకరించేందుకు చర్యలు చేపట్టనున్నారు.

ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హర్షం వ్యక్తం చేశారు. ఆందోల్ నియోజకవర్గ యువతకు మెరుగైన క్రీడా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించేలా అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్ అభివృద్ధి ద్వారా క్రీడాకారులకు ఆధునిక వసతులు అందుబాటులోకి రానున్నాయి. శిక్షణ, పోటీలు నిర్వహించేందుకు అనువైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక యువతకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని మంత్రి పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు కూడా మెరుగైన అవకాశాలు లభించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆందోల్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి స్పష్టం చేశారు. విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలతో పాటు క్రీడా రంగానికి కూడా సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. యువత అభివృద్ధి చెందితేనే సమాజం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆందోల్ ప్రాంతం క్రీడా కార్యకలాపాలకు కేంద్రంగా మారే అవకాశం ఉందని అధికారులు అభిప్రాయపడుతున్నారు.

మాదాపూర్ హోటల్లో యువతి మృతి మిస్టరీ

హైదరాబాద్, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

మాదాపూర్‌లోని ఓ ఓయో హోటల్‌లో యువతి అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం కలకలం రేపింది. విశాఖపట్నానికి చెందిన షారన్ నిఖిత టోప్నో (23) అనే యువతి తన స్నేహితుడు శ్రీనివాస రవితేజతో కలిసి హైదరాబాద్‌కు వచ్చినట్లు పోలీసులు తెలిపారు. ఇద్దరూ మాదాపూర్ సిద్ధిఖీ నగర్ రోడ్డు నంబర్-5లో ఉన్న ఓ హోటల్‌లోని 303వ గదిలో దిగినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. పోలీసుల వివరాల ప్రకారం, యువతిని ఆమెతో వచ్చిన వ్యక్తి మరియు హోటల్ సిబ్బంది కలిసి చికిత్స కోసం కొండాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అయితే ఆమెను పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని ఆసుపత్రి సిబ్బంది మాదాపూర్ పోలీసులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఆసుపత్రికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. యువతి ముఖం, తలపై తీవ్ర గాయాలు మరియు వాపులు ఉన్నట్లు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. గాయాల స్వభావం, వాటికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. మృతికి గల అసలు కారణాన్ని పోస్టుమార్టం నివేదిక ఆధారంగా నిర్ధారించనున్నట్లు పేర్కొన్నారు.

నల్గొండలో డ్రైన్ యంత్రాల ప్రారంభోత్సవం

నల్గొండ, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేసే దిశగా నూతనంగా కొనుగోలు చేసిన మూడు డ్రైన్ క్లీనింగ్ మిషన్ వాహనాలను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రారంభించారు. నగరంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్వహణను ఆధునికీకరించేందుకు ఈ వాహనాలు ఉపయోగపడనున్నాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఈ యంత్రాలు అందుబాటులోకి రావడంతో డ్రైనేజీ వ్యవస్థలో తలెత్తే సమస్యలను వేగంగా గుర్తించి పరిష్కరించే అవకాశం కలుగుతుందని తెలిపారు. నగరంలోని కాలువలు, డ్రైనేజీ మార్గాల్లో పేరుకుపోయే వ్యర్థాలను తొలగించడంలో ఈ వాహనాలు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి పేర్కొన్నారు. మానవ శ్రమను తగ్గిస్తూ పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీటివల్ల వీలు కలుగుతుందని చెప్పారు. పారిశుద్ధ్య నిర్వహణలో సాంకేతికతను వినియోగించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. నగర అభివృద్ధిలో పరిశుభ్రత ముఖ్యమైన అంశమని, ఈ దిశగా అవసరమైన అన్ని

చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ వాహనాల ద్వారా డ్రైనేజీ సమస్యల పరిష్కారం మరింత వేగవంతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తలెత్తే నీటి నిల్వలు, కాలువల మూసుకుపోవడం వంటి సమస్యలను తగ్గించడంలో కూడా ఇవి ఉపయోగపడనున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కలెక్టర్ చంద్రశేఖర్, పలువురు కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. నగర పారిశుద్ధ్య వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషి చేస్తామని వారు తెలిపారు.

నాణ్యతలో రాజీ పడొద్దు

ఖమ్మం, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్డు వద్ద తరుణీ హట్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న ఇంటిగ్రేటెడ్ కార్యాలయ భవన సముదాయ పనులను రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి, పనుల వేగం, నాణ్యతపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఉపయోగపడే కీలక భవన నిర్మాణంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నిర్మాణ ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి వివిధ విభాగాల పనులను పరిశీలించారు. భవన నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి, పనుల నాణ్యత, అమలు విధానాలపై అధికారులను ప్రశ్నించారు. ప్రజాధనంతో చేపడుతున్న ప్రతి పనిలో అత్యుత్తమ ప్రమాణాలు పాటించాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడొద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇంటిగ్రేటెడ్ కార్యాలయ భవనం పూర్తయితే ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ శాఖల సేవలు ఒకేచోట అందుబాటులోకి వస్తాయని మంత్రి తెలిపారు. ప్రస్తుతం ప్రజలు వివిధ పనుల కోసం వేర్వేరు కార్యాలయాలకు తిరగాల్సిన పరిస్థితి ఉందని, కొత్త భవనం అందుబాటులోకి వస్తే ప్రభుత్వ సేవలు మరింత సులభంగా పొందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

ప్రజలకు సమయాన్ని ఆదా చేయడంతో పాటు ప్రభుత్వ సేవల పంపిణీ కూడా మరింత సమర్థవంతంగా మారుతుందని మంత్రి వివరించారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ భవనం ప్రభుత్వ పరిపాలనకు కేంద్రంగా నిలవనున్నదని చెప్పారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. నిర్మాణ పనులు అనవసరంగా ఆలస్యం కాకుండా నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రజలకు అందించే మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మున్సిపల్ కమిషనర్ ఆళ్ళ శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షుడు తోట వీరభద్రం, పలువురు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కూడా అధికారులను కోరారు.

రిమ్స్ అగ్నిప్రమాద ఘటనపై మంత్రి పరిశీలన

ఆదిలాబాద్, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలోని ప్రత్యేక నవజాత శిశు సంరక్షణ విభాగం (ఎస్ఎన్‌సీయూ)లో సోమవారం రాత్రి చోటుచేసుకున్న అగ్నిప్రమాదం నేపథ్యంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహ మంగళవారం ఆసుపత్రిని సందర్శించారు. ఘటన అనంతరం చేపట్టిన సహాయక చర్యలు, శిశువుల తరలింపు ప్రక్రియ, ప్రస్తుత పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే ఎస్ఎన్‌సీయూలో చికిత్స పొందుతున్న శిశువులను సురక్షితంగా ఇతర వార్డులకు తరలించిన విధానాన్ని మంత్రి పరిశీలించారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది, అధికారులు సమన్వయంతో వ్యవహరించిన తీరును తెలుసుకున్నారు. శిశువుల భద్రతకు తీసుకున్న చర్యలపై వివరాలు సేకరించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న శిశువులు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. వారికి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని, ప్రతి చిన్నారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని వైద్య బృందాన్ని ఆదేశించారు. అవసరమైతే అదనపు వైద్య సదుపాయాలు కూడా కల్పించాలని సూచించారు. అగ్నిప్రమాదంతో ఆందోళనకు గురైన చిన్నారుల కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని వారికి భరోసా కల్పించారు. శిశువుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

ఆసుపత్రిలోని అగ్నిమాపక భద్రతా ఏర్పాట్లు, అత్యవసర పరిస్థితుల్లో అమలు చేసిన విధానాలను మంత్రి పరిశీలించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, భద్రతా ప్రమాణాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రుల్లో భద్రతా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. ఈ సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే పాయల్ శంకర్, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జెడ్ చొంగ్తు, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తదితర అధికారులు పాల్గొన్నారు. శిశువుల ఆరోగ్యం, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి దామోదర్ రాజా నర్సింహ స్పష్టం చేశారు.

ఖమ్మం అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

ఖమ్మం, సెప్టెంబర్ 22 (రుద్రన్యూస్)

ఖమ్మం నియోజకవర్గంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత-జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, పోలీసు కమిషనర్ సునీల్ దత్‌లతో కలిసి సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. మంచుకొండ ఎత్తిపోతల పథకం పరిధిలోని అన్ని చెరువులను నింపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. బుగ్గవాగు ఎత్తిపోతల పథకం పనులను తక్షణమే ప్రారంభించి, బుగ్గవాగు నీటిని గ్రావిటీ ద్వారా కాలువలకు అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్‌కు నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. మున్నేరు రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. డ్రైనేజీ డిజైన్లు, పునరావాస ప్యాకేజీ ప్రణాళికలను త్వరగా ఖరారు చేసి వచ్చే వర్షాకాలానికి ముందే పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సాగునీరు, తాగునీటి నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఒక్క ఎకరం పంట కూడా ఎండిపోకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.

త్రాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నీటి విడుదల సమయాలను ప్రజలకు ముందుగానే తెలియజేయాలని, లీకేజీల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైతే నాగార్జునసాగర్ ప్రాజెక్టు డెడ్ స్టోరేజీ నుంచి కూడా నీటిని ఎత్తిపోసుకునే అవకాశాలను పరిశీలించాలని తెలిపారు. ఖమ్మం నగరంలో కేబుల్ బ్రిడ్జి, రహదారుల విస్తరణ, మెడికల్ కళాశాల హాస్టల్, పరిపాలన భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అక్టోబర్ నెల నుంచి అన్ని మంజూరైన పనులు ప్రారంభమయ్యేలా సెప్టెంబర్ చివరి నాటికి టెండర్లు, ఇతర ప్రక్రియలను పూర్తి చేయాలని సూచించారు. రహదారులపై ఆక్రమణలను తొలగించి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. వచ్చే రబీ సీజన్‌కు ఇప్పటి నుంచే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు మంత్రి సూచించారు. నీటి లభ్యత, భూగర్భ జలాలు, విద్యుత్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వరి సాగును తగ్గించి ఇతర పంటలను ప్రోత్సహించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, వెలుగుమట్ల కాలనీ అభివృద్ధి, సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు, విద్యుత్ మౌలిక వసతుల విస్తరణ వంటి పనులను కూడా నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

దక్షిణాది చిత్ర పరిశ్రమలో బిగ్ అప్‌డేట్స్

సినీ ప్రియులను అలరించేందుకు టాలీవుడ్, కోలీవుడ్, శాండల్‌వుడ్ ఇండస్ట్రీల నుంచి వరుసగా భారీ పాన్-ఇండియా చిత్రాలు క్యూ కడుతున్నాయి. మెగాస్టార్ చిరంజీవి, రజినీకాంత్, నాని, వెంకటేశ్, ఫహాద్ ఫాజిల్, గోల్డెన్ స్టార్ గణేశ్ వంటి అగ్ర హీరోల మోస్ట్ అవైటెడ్ ప్రాజెక్ట్‌లకు సంబంధించిన ఫస్ట్ లుక్స్, టీజర్లు, టైటిల్ అనౌన్స్‌మెంట్లతో సౌత్ సినిమా బాక్సాఫీస్ వద్ద ఇప్పుడే సందడి మొదలైంది.మెగాస్టార్ ఫాంటసీ వరల్డ్ 'విశ్వంభర'మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'విశ్వంభర'. యువి క్రియేషన్స్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్న ఈ సోషియో-ఫాంటసీ విజువల్ వండర్ ప్రోమో ప్రస్తుతం విశేషంగా ఆకట్టుకుంటోంది. బ్లాక్‌హోల్స్, అంతరిక్షం మరియు హనుమంతుడి దైవిక అంశాలతో కూడిన మాయా ప్రపంచాన్ని ఈ ప్రమోలో అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్నారు.రజినీకాంత్ 'జైలర్ 2' సిద్ధంసూపర్‌స్టార్ రజినీకాంత్ - నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబినేషన్‌లో వస్తున్న బ్లాక్‌బస్టర్ సీక్వెల్ 'జైలర్ 2' షూటింగ్ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమవుతోంది. నెల్సన్ దర్శకత్వంలో సన్ పిక్చర్స్ నిర్మించిన ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో ఎస్.జే. సూర్య, విద్యాబాలన్, రమ్యకృష్ణ కీలక పాత్రలు పోషించారు. అనిరుధ్ రవిచందర్ స్వరాలు అందించిన ఈ చిత్రాన్ని 2026 అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.వెంకీ-త్రివిక్రమ్ 'ఆఖ 47'విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కలయికలో రూపుదిద్దుకుంటున్న తొలి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌కు 'ఆదర్శ కుటుంబం హౌస్ నంబర్ 47 -ఆఖ 47' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. నేచురల్ లుక్‌లో వెంకీ కనిపించిన ఫస్ట్ లుక్ పోస్టర్ వైరల్ కాగా, ఈ సినిమాను 2026 అక్టోబర్ 2న విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.'పినాక'గా కన్నడ హీరో గణేశ్‌గోల్డెన్ స్టార్ గణేశ్ కథానాయకుడిగా మైథలాజికల్ ఫాంటసీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న చిత్రం 'పినాక'. బి. ధనంజయ దర్శకత్వంలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ కూడా 2026 అక్టోబర్ 2న థియేటర్లలోకి రానుంది.



....కాంబో రీ-యూనియన్

టాలీవుడ్‌లో ఒకప్పటి యూత్‌ఫుల్ సంచలన ఆన్-స్క్రీన్ జంట వరుణ్ సందేశ్, శ్వేతా బసు ప్రసాద్ మళ్లీ కలిసి నటించబోతున్నారనే వార్త ప్రస్తుతం ఫిలింనగర్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. శ్రీకాంత్ అడ్డాల దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన 'కొత్త బంగారు లోకం' (2008) చిత్రంలో 'బాలు - స్వప్న' పాత్రలతో ఈ జోడీ సృష్టించిన మ్యాజిక్, శ్వేత చెప్పిన 'ఎక్కడమ్మా' ఐకానిక్ డైలాగ్ ఇప్పటికీ ప్రేక్షకుల మనసుల్లో పదిలంగానే ఉన్నాయి. దాదాపు 18 ఏళ్ల తర్వాత ఈ హిట్టు కాంబినేషన్ మళ్లీ ఒకే ఫ్రేమ్‌లో కనిపించనుండటం విశేషం.9 ఏళ్ల విరామం తర్వాత శ్వేతా బసు ప్రసాద్ రీ-ఎంట్రీతెలుగులో చివరగా 2017లో వచ్చిన 'మిక్చర్ పొట్లం' చిత్రంలో కనిపించిన శ్వేతా బసు ప్రసాద్, ఆ తర్వాత బాలీవుడ్‌లో పలు సినిమాలు, విమర్శకుల ప్రశంసలు పొందిన వెబ్ సిరీస్‌లో నటిస్తూ బిజీగా మారారు. దాదాపు తొమ్మిదేళ్ల సుదీర్ఘ విరామం అనంతరం ఆమె నేరుగా తెలుగు చిత్రసీమలోకి రీ-ఎంట్రీ చేస్తుండగా, వైవిధ్యమైన కంటెంట్ చిత్రాలతో అలరిస్తున్న వరుణ్ సందేశ్‌తో జతకట్టడం సినీ ప్రియుల్లో పాత జ్ఞాపకాలను మళ్లీ గుర్తుచేస్తోంది.'కొత్త బంగారు లోకం' సీక్వెలా?ప్రస్తుతానికైతే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహిస్తున్నది ఎవరు, నిర్మాణ సంస్థ ఏది అనే వివరాలపై స్పష్టత రావాల్సి ఉంది.

యాంకర్ సౌమ్య రావు కన్నీటి గాథ

సీరియళ్లు, 'జబర్దస్త్' కామెడీ షో ద్వారా తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరైన ప్రముఖ యాంకర్ సౌమ్య రావు తన జీవితంలో ఎదుర్కొన్న అత్యంత కఠినమైన రోజులను, పేదరికాన్ని గుర్తు చేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. ఎలాంటి ఇండస్ట్రీ బ్యాక్‌గ్రౌండ్, కుటుంబ మద్దతు లేకుండా ఒక ఒంటరి అమ్మాయిగా సమాజంలో నిలదొక్కుకోవడానికి తాను పడిన కష్టాలను ఓ ఇంటర్వ్యూలో ఆవేదనగా పంచుకున్నారు. 8వ తరగతి నుంచే సంపాదనచిన్నతనం నుంచే కష్టపడటం అలవాటయిందన్న సౌమ్య రావు, ఎనిమిదో తరగతి చదువుతున్నప్పుడే పిల్లలకు ట్యూషన్లు చెప్పి నెలకు రూ. 400 సంపాదించేదాన్నని తెలిపారు. "ఆ రూ. 400లో రూ. 200 ఇంటి అద్దెకే సరిపోయేది. కాలేజీ చదువుతున్న సమయంలో కూడా లాయర్ దగ్గర అసిస్టెంట్‌గా, టైపిస్ట్‌గా పనిచేస్తూ పార్ట్ టైమ్ జాబ్స్ చేశాను. కొన్ని రోజులు పక్కింటి వారు అన్నం పెడతారేమోనని రాత్రి 11:30 వరకు ఆకలితో ఎదురు చూసిన సందర్భాలు ఉన్నాయి" అని ఆనాటి పేదరికాన్ని గుర్తు చేసుకున్నారు.న్యూస్ రీడర్ నుంచి హీరోయిన్ స్థాయికి..ఇండస్ట్రీలో ఎవరూ తనకు రెడ్ కార్పెట్ పరచలేదని, చిన్న ఛానెల్‌లో న్యూస్ రీడర్‌గా ప్రయాణం ప్రారంభించి యాంకర్‌గా, ఆ తర్వాత తమిళంలో చిన్న పాత్రల నుంచి కథానాయిక స్థాయికి సొంత కష్టంతో ఎదిగానని సౌమ్య వెల్లడించారు.

సోషల్‌మీడియాకు స్వస్తి

దక్షిణాది చిత్ర పరిశ్రమలో విలక్షణ నటిగా గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య లక్ష్మి గత ఏడాది కాలంగా సోషల్ మీడియాకు దూరంగా ఉంటున్న విషయం తెలిసిం దే. సాధారణంగా సినీ తారలు ప్రచారం, అభిమానులతో ముచ్చటించేందుకు సామాజిక మాధ్యమాలను ఉపయోగిస్తున్న తరుణంలో, తాను ఎందుకు దూరంగా ఉండాల్సి వచ్చిందో తాజాగా ఆమె వెల్లడించారు. మానసిక ప్రశాంతత కోసమే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఆమె స్పష్టం చేశారు.ఏఐ వేధింపులు, నెగెటివిటీయే కారణంసోషల్ మీడియాను శాశ్వతంగా వీడాలని మొదట అనుకోలేదని, కానీ అక్కడ నెలకొన్న పరిస్థితులు తనను మనస్తాపానికి గురిచే శాయని ఐశ్వర్య తెలిపారు. ముఖ్యంగా ఏఐ (ఆ×) ఆధారిత కంటెంట్ పెరిగిపోవడం, దానిని ఉపయోగించి చేసే అసభ్యకరమైన ఎడిటింగ్‌లు తనను తీవ్రంగా ఇబ్బంది పెట్టాయని పేర్కొన్నారు. అలాగే సోషల్ మీడియాలోని ప్రతికూల వ్యాఖ్యలు, పర్సనల్ మెసేజ్‌లు చదవడం వల్ల ప్రపం చమంతా తనకు వ్యతిరేకంగా ఉందనే భావన కలిగి, తీవ్ర ప్రతికూల ప్రభావం పడిందని వెల్లడించారు.డబ్బు కంటే ప్రశాంతతే ముఖ్యంసోషల్ మీడియా ఖాతాను తిరిగి ప్రారం భించకపోతే బ్రాండ్ ప్రచారాలు పోయి ఆర్థికంగా నష్టపోతానని తన మేనేజర్లు హెచ్చ రించినట్లు ఐశ్వర్య తెలిపారు. అయితే ఆర్థిక ప్రయోజనాల కంటే మానసిక ప్ర శాంతతే తనకు ముఖ్యమని వారికి తేల్చి చెప్పినట్లు వివరించారు.

నోరా ఫతేహి కెరీర్ సీక్రెట్స్

తన అద్భుతమైన డ్యాన్స్, గ్లామర్‌తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న నటి నోరా ఫతేహి, నేడు బాలీవుడ్‌లో తిరుగులేని డ్యాన్స్ ఐకాన్‌గా కొనసాగుతున్నారు. అయితే స్టార్‌గా మారకముందు తాను పడిన కష్టాలు, ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో 'బిగ్ బాస్' షోలోకి ఎంట్రీ ఇవ్వడం వెనుక ఉన్న ఆసక్తికరమైన కారణాలను మరియు అక్కడ తాను పెట్టిన షరతును ఆమె వెల్లడించారు.అవకాశాల మోసం.. బిగ్ బాస్ ఆఫర్ప్రారంభ దశలో పలు పాటలు, ప్రాజెక్టులు చేసినప్పటికీ తనకు రావాల్సిన పారితోషికం చేతికి అందక తీవ్ర ఇబ్బందులు పడ్డానని నోరా తెలిపారు. ఏజెన్సీలకు డబ్బులు ఇచ్చేశామని నిర్మాతలు చెప్పేవారని, కానీ తన వరకు ఏమీ వచ్చేది కాదని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలోనే ఆమెకు 'బిగ్ బాస్ 9' నుంచి ఆఫర్ వచ్చింది. మొదట రియాలిటీ షోలపై ఆసక్తి లేక తిరస్కరిం చినప్పటికీ, ఆర్థిక అవసరాలు మరియు దేశవ్యాప్తంగా వచ్చే గుర్తింపును దృష్టిలో ఉంచుకుని ఆఫర్‌కు ఓకే చెప్పారు.బిగ్ బాస్ ఛానెల్‌కే కండిషన్!బిగ్ బాస్‌లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీగావెళ్తున్నందున ఎక్కువ రోజులు హౌస్‌లో ఉండలేనని ముందే ఊహించిన నోరా, ఛానెల్ ని ర్వాహ కుల వద్ద ఒక పెద్ద షరతు పెట్టారు. తనకు 'ఝలక్ దిఖ్లా జా' డ్యాన్స్ షోలో పాల్గొ నే అవకాశం ఇస్తేనే బిగ్ బాస్‌లోకి వస్తానని స్పష్టంగా చెప్పారు. ఛానెల్ వారు ఆ షరతుకు అంగీకరించడంతోనే ఆమె బిగ్ బాస్ హౌస్‌లోకి అడుగుపెట్టారు.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467